తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
6 ఏప్రిల్ 2025
సంపుటి : 280
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# గచ్చిబౌలి భూముల పై దుష్ప్రచారం

- ఉన్నవి లేనట్లు,లేనివి ఉన్నట్లు గా వీడియోలు ఫొటోలు సృష్టించి విస్తృతంగా ప్రచారం
- అటవీ జంతువులకు ప్రాణహాని జరిగినట్లు చిత్రీకరణ
- ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

కావాలనే ఫేక్ వీడియోల సృష్టి





హైదరాబాద్, ఏప్రిల్ 5 తరంగాలు
హైదరాబాద్ యూనివర్సిటీ భూములను లాక్కున్నట్లుగా సోషల్ మీడియా నెట్ వర్క్ కృత్రిమంగా వివాదం సృష్టించటం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. కంచె గచ్చిబౌలి భూములకు సంబంధించి కోర్టులో ఉన్న కేసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, -మిగతా 2 లో



## ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం

- మిత్ర విభూషణ్ ఇచ్చి సత్కరించిన అనురకుమార డిసనాయక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5 తరంగాలు
శ్రీలంక అత్యున్నత పురస్కారం మిత్ర విభూషణ్‌ను ప్రధాని మోదీ అందుకున్నారు. ఆ దేశ అధ్యక్షుడు అనుర కుమార డిసనాయక.. ఆ అవార్డుతో శనివారం మోదీని సన్మానించారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ కీలక పాత్ర పోషించినట్లు శ్రీలంక అధ్యక్షుడు తెలిపారు. శ్రీలంకలో అత్యున్నత పౌర పురస్కారం అయిన మిత్ర విభూషణ్ అవార్డును 2008లో ప్రారంభించారు. ఆ నాటి -మిగతా 2 లో



## తుదిదశకు మావోయిస్టుల ఏరివేత

2026 మార్చి నాటికి పూర్తి చేస్తాం: అమిత్ షా

రాయ్‌పూర్, ఏప్రిల్ 5 తరంగాలు
2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్టుల నుంచి విడిపిస్తామని మరోసారి కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. బస్తర్ పాండు కార్యక్రమంలో జరిగిన సభలో షా ప్రసంగిస్తూ.. బస్తర్‌లో మావోయిజం అంతమయ్యే దశలో ఉందని, వచ్చే ఏడాది నాటికి భారతదేశంలో 'లాల్ ఆతంక్' -మిగతా 2 లో



## వక్ఫ్ తరవాత క్రిస్టియన్ల టార్గెట్

- కాథలిక్ చర్చిల ఆస్తి పై ఆర్ఎస్ఎస్ కన్ను
- సమిష్టి ఎదుర్కోవాల్సిందే : రాహుల్ ట్వీట్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5 తరంగాలు
వక్ఫ్ బిల్లు తరవాత ఇప్పుడుప్రభుత్వం దృష్టి క్రిష్టియన్ మైనార్టీలపై పడిందని కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. క్షైస్తవ మతమే ఆర్ఎస్ఎస్ తదుపరి టార్గెట్ అని -మిగతా 2 లో

## చేతగాని పాలనతో తెలంగాణ అగాధం



- బీఆర్ఎస్‌కు ఉన్న కమిట్‌మెంట్ మరే పార్టీకి లేదు
- ఉద్యమస్ఫూర్తితో తెలంగాణను అగ్రగామిగా నిలిపాం
- రజతోత్సవ సభపై నేతలో చర్చలో కేసీఆర్

గజ్వేల్, ఏప్రిల్ 5 తరంగాలు
తెలంగాణలో పాలన చేతకాక కాంగ్రెస్ రాష్ట్రాన్ని అగాధంలోకి నెట్టిందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. తెలంగాణ బాగోగులపై బీఆర్ఎస్‌కు ఉన్న ఆవేదన మరో పార్టీకి లేదని కేసీఆర్ తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన ఉద్యమ స్ఫూర్తి బీఆర్ఎస్ సొంతమని, దశాబ్దాలుగా పోరాటం చేసిన నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయిన తెలంగాణ సమాజానికి స్వరాష్ట్ర చైతన్యాన్ని, స్ఫూర్తిని నింపామన్నారు. రాష్ట్ర సాధనకు శాంతియుత -మిగతా 2 లో



## రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యం

జపాన్‌లో వారం రోజుల పర్యటన
15నుంచి సీఎం రేవంత్ బృందం పర్యటన ఖరారు

హైదరాబాద్
రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు రప్పించడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి మరోమారు విదేశీ పర్యటనకు వెళుతున్నారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి జపాన్ టూర్ షెడ్యూల్ దాదాపు ఖరాయ్యింది. ఏప్రిల్ 15వ తేదీ నుంచి సిఎం రేవంత్‌రెడ్డి జపాన్‌లో పర్యటించనున్నారు. -మిగతా 2 లో



## శ్రీరామనవమి వేడుకలకు అయోధ్య ముస్తాబు

- నేడు శ్రీరామ నవమి
- నేడు బాలరాముడికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు
- నాలుగు నిమిషాలపాటు బాల రాముడికి సూర్య తిలకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5 తరంగాలు
శ్రీరామ నవమి వేడుకలకు ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య ముస్తాబవుతోంది. అక్కడ నూతనంగా నిర్మించిన రామ మందిరాన్ని ఆలయ అధికారులు సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆదివారం నవమి సందర్భంగా ఆలయంలో బాల రాముడికి ప్రత్యేకంగా అభిషేకాలు, పూజలు నిర్వహించనున్నారు. అంతేకాదు మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో సూర్య తిలకం దిద్దనున్నారు. -మిగతా 2 లో



## అభివృద్ధిని ఆకాంక్షించే వారు బీజేపీకి ఓటేయ్యండి

- ఈసారి ఎంఐఎం కోటలు బద్దలు కొడతాం
- ఎంఐఎంను పెంచిపోషించిన కాంగ్రెస్, బీఆర్ఎస్
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 5 తరంగాలు
తమకు సంఖ్యా బలం లేదని అందరూ అంటున్నారని.. కానీ అభివృద్ధిని ఆకాంక్షించే వారు బీజేపీకే ఓటు వేయబోతున్నారని బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి -మిగతా 2 లో



## రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం

- పారిశ్రామికవేత్తల చూపు తెలంగాణ వైపు
- పారిశ్రామికవేత్తల సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, ఏప్రిల్ 5 తరంగాలు
రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ఎన్నో అనుకూలతలు ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఇండియా, లాటిన్ అమెరికా, -మిగతా 2 లో

## కాంగ్రెస్, బీఆర్ఎస్‌లది ఫెవికాల్ బంధం

- అనేక సందర్భాల్లో బట్టబయలైన దోస్తీ
- బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఆరోపణ



హైదరాబాద్,
తెలంగాణలో బీజేపీ ఒక్కటే ప్రజా సమస్యలపై పోరాటం చేస్తోందని, మిగతా పార్టీలన్నీ కాంగ్రెస్‌తో చేతులు కలిపాయని బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. పార్లమెంట్ వేదికగా ఆయా పార్టీల బంధం బయటపడిందని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ బయట తిట్టుకుంటూ ఎంఐఎంతో అంతర్గతంగా కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని -మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# గచ్చీబౌలి భూములపై దుష్ప్రచారం

(మొదటి తరువాయి)

మంత్రులు సీతక్క, పొంగులేటి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, టీ-జీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, అటవీ శాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కంచె గచ్చిబౌలి లోని సర్వే నెంబర్ 25లో ఉన్న భూముల్లో గత 25 ఏండ్లుగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారు. ఐఎస్‌బీ తో పాటు గచ్చిబౌలి స్టేడియం, ఐఐఐటీ-, ప్రైవేటు బిల్డింగ్‌లు, రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు, హైదరాబాద్ యూనివర్సిటీ బిల్డింగ్ లను నిర్మించారు. వాటిని నిర్మించే టప్పుడు ఎలాంటి వివాదాలు, ఆందోళనలు జరగలేదని అధికారులు ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకువచ్చారు. అప్పుడు వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ విధ్వంసం లాంటి వివాదాలు కూడా లేవన్నారు. అలాంటప్పుడు అదే సర్వే నెంబర్లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అభివృద్ధి చేసేటప్పుడు ఎందుకు వివాదాస్పదమైందని సమావేశంలో చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఉన్నవి లేనట్లు-, లేనివి ఉన్నట్లు-గా వీడియోలు, ఫొటోలు సృష్టించి కొందరు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయటంతో ఈ వివాదం జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాస్తవాలు వెల్లడించే లోగా అబద్ధాలు సోషల్ మీడియాలో జాతీయ స్థాయిలో వైరల్ కావటం ప్రభుత్వానికి సవాలుగా మారిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏకంగా నెమళ్లు ఏడ్చినట్లుగా ఆడియోలు, బుల్డోజర్లకు జింకలు గాయపడి పరుగులు తీస్తున్నట్లుగా ఫేక్ ఫొటోలు, వీడియోలు తయారు చేశారని పోలీసు అధికారులు సీఎంకు వివరించారు. వివిధ రంగాల్లో పేరొందిన ప్రముఖులు కూడా వాటినే నిజమని నమ్మి సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు పెట్టడంతో అబద్ధాలకు ఆజ్యం పోసినట్లయిందని అన్నారు. ఏకంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్ ఫ్ల్యుయెన్సర్ ధ్రువ్ రాఠీ, సినీ ప్రముఖులు జాన్ అబ్రహం, దియా మీర్జా, రవీనా టండన్ లాంటి వాళ్లందరూ ఏఐ ద్వారా సృష్టించిన ఫేక్ ఫొటోలు, వీడియోల పోస్టు చేసి సమాజానికి తప్పుడు సందేశం చేరవేశారని సమావేశంలో చర్చ జరిగింది. ఈ భూములపై మొట్ట మొదటగా ఫేక్ వీడియో పోస్ట్ చేసిన జర్నలిస్ట్ సుమిత్ జా కొద్ది సేపట్లోనే తన పోస్టును తొలగించి క్షమాపణలు చెప్పారని, కానీ మిగతా ప్రముఖులెవరూ ఈ నిజాన్ని గుర్తించకుండా అదే ఫేక్ వీడియో ప్రచారం చేశారని అధికారులు అభిప్రాయపడ్డారు. కంచె గచ్చిబౌలిలో ఏఐ సృష్టించిన వివాదం ప్రజాస్వామ్య వ్యవస్థలకే పెను సవాలు విసిరిందని ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఇదే తీరుగా ఇండో పాక్, ఇండో చైనా సరిహద్దుల్లాంటి వివాదాలు, ఘర్షణలకు దారితీసే సున్నితమైన అంశాల్లో ఏఐతో ఫేక్ కంటెంట్ సృష్టిస్తే భవిష్యత్తుల్లో యుద్ధాలు జరిగే ప్రమాదముంటుందని చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తయారు చేసే ఫేక్ వీడియోలు, ఫొటోలు కరోనా వైరస్ ను మించిన మహమ్మారిలాంటివని ఈ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. సమాజాన్ని తప్పుదోవ పట్టించే ఏఐ ఫేక్ కం-టె-ంట్ తయారీపై విచారణకు ఆదేశించేలా రాష్ట్ర ప్రభుత్వం తరపున కోర్టుకు విజ్ఞప్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రంలో సైబర్ క్రైమ్ విభాగాన్ని బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# చేతగాని పాలనతో తెలంగాణ అగాథం

(మొదటి తరువాయి)

పఃతాలో పోరాటాలు నడిపిన ఘన చరిత్ర బీఆర్ఎస్‌ది అని చెప్పారు. తొమ్మిదిన్నరేండ్లు జనరంజకంగా పాలించి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ, రజతోత్సవ మహాసభ నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల ముఖ్య నేతలతో పార్టీ అధినేత కే చంద్రశేఖర్ రావు అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఎర్రవెల్లిలో నివాసంలో జరిగిన సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న వివిధ సమస్యలను పార్టీ అధినేతకు బీఆర్ఎస్ నేతలు వివరించారు. గ్రామాల్లో పాలన కుంటుపడిందని, మెయింటెనెన్స్ లేక ట్రాక్టర్లు మూలనపడ్డాయని నేతలు చెప్పారు. సఫాయి కార్మికులకు జీతాలు ఇవ్వలేక పారిశుధ్యం పడకేసిందని తెలిపారు. అధికారంలోకి కోసం అలవిగాని హామీలు ఇచ్చి బూటకపు గ్యారంటీలతో వంచించిన కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని నేతలు చెప్పారు. బీఆర్ఎస్ తెచ్చిన పథకాలు అమలు చేయడం లేదని మండిపడుతున్నారని.. అలాగే రాష్ట్రంలోని పరిస్థితులపై కేసీఆర్‌కు నేతలు వివరించారు. అనంతరం కేసీఆర్ ఎంతో సహనంతో, ఓర్పుతో తీసుకున్న నిర్ణయాలు, కార్యాచరణను నేతలకు వివరించారు. వ్యవసాయంతో పాటు- సబ్బండ వర్గాలకు చేసిన సేవ మహోన్నతమైందని.. ప్రజలే కేంద్రకంగా, అభ్యున్నతే ధ్యేయంగా పని చేయడం బీఆర్ఎస్ పార్టీకే సాధ్యమన్నారు. తాము ఏం కోల్పోయామో ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ప్రజలకు అర్థమైందని.. తెలంగాణ అంటే ఇతరులకు పొలిటికల్ గేమ్.. బీఆర్ఎస్‌కు మాత్రం ఒక టాస్క్ అన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, బీఆర్ఎస్ హయాంలో మండు వేసవిలోనూ చెరువులు, కుంటలు మత్తళ్లు దుంకాయని.. కాంగ్రెస్ పాలనలో జీవాలకు నీళ్లు దొరకని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. నీళ్లందక ఎండిన వరి పంటలను పశువుల మేతకు వదిలేస్తున్న దయనీయ స్థితిపై కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అసమర్థత మూలంగానే రైతులకు ఈ దుస్థితి దాపురించిందని కేసీఆర్ వాపోయారు. పల్లె, పట్టణ ప్రగతితో దేశ రాష్ట్ర, గ్రామీణ ఆర్థిక ప్రగతికి పట్టు-గొమ్మలుగా పరిఢవిల్లిన పల్లెలు.. నేడు కనీస ఆదరణ లేక కునారిల్లుతుండడంపై ఆవేదన చెందారు. ఇవాళ రాష్ట్రం ఎక్కడబోతే మాకేంది.. ప్రజలు ఏమైతే మాకేంది అన్న తీరున స్వార్థ రాజకీయ, అధికారమే పరమావధిగా కాంగ్రెస్ నాయకులు పని చేస్తున్నారన్నారు. ఇదే తెలంగాణ ప్రజల పాలిట శాపంగా మారిందని, కొత్త రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నడిపినప్పుడు అన్నిరంగాల్లో అంధకార పరిస్థితులు.. ముఖ్యంగా విద్యుత్ రంగం పరిస్థితి అగమ్యగోచరంగా ఉండేదని.. కరెంటు- తక్కువైతే ఇతర రాష్ట్రాల గిడ్ తీసుకునే పరిస్థితి ఉందన్నారు. అలాంటి పరిస్థితుల్లో పట్టు-దలతో తొమ్మిదినెలల్లో నేషనల్ గ్రిడ్ నిర్మించుకొని.. రాష్ట్రాన్ని కరెంటు- కష్టాల నుంచి గటటెక్కించుకున్నామన్నారు. 24గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందుబాటు-లోకి తెచుకున్నామని గుర్తు చేశారు. ఇదంతా తెలంగాణ ప్రజలపట్ల ఉద్యమ పార్టీకి ఉన్న ప్రేమాభిమానంతోనే సాధ్యమన్నారు. 7మెగావాట్ల స్థాపిత విద్యుత్ సామర్థ్యాన్ని 20వేల మెగావాట్లకు పెంచుకున్నామని, దీనికి తోడు బీఆర్ఎస్ ప్రభుత్వ కృషితో అందుబాటు-లోకి 2400 మెగావాట్ల విద్యుత్ వచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విద్యుత్‌ను ఎందుకు అందించలేకపోతుందో అర్థంకావడం లేదన్నారు. ఇది కేవలం అసమర్థతేనని తెలుస్తుందని.. తీసుకున్న ప్రతి నిర్ణయంతో ప్రజలతో చీత్కారాలకు గురవడమే కాకుండా ప్రజలకు మంచి చేయాలన్న సోయి ప్రభుత్వానికి లేకపోవడం శోచనీయమన్నారు. రైతులపట్ల ప్రేమ, వ్యవసాయంపై అవగాహన ఉంటే పాలనా ప్రాధాన్యతలు అర్థమవుతాయన్నారు. యంత్రాంగంపై పట్టు- సాధించి ప్రజా సంక్షేమంపై రాజీలేని పాలన అందించొచ్చన్నారు. సమావేశంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే విజయ్ భాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, చిటటెం రామ్మోహన్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, గువ్వల బాలరాజు, జైపాల్ యాదవ్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ ఆంజనేయ గౌడ్, హనుమంతు నాయుడు, గట్టు- యాదవ్ పాల్గొన్నారు.

## రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యం

(మొదటి తరువాయి)

ఏప్రిల్ 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు 'ఒకాసా ఎక్స్‌ఫో2025'కు సిఎం రేవంత్ హాజరుకానున్నారు. సిఎం రేవంత్ రెడ్డితో పాటు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ ఇతర అధికారులు ఈ పర్యటనకు వెళుతున్నారు. సిఎం బృందం ఏయే కంపెనీల ప్రతినిధులతో భేటీ- కావాలన్న దానిపై అధికారులు ప్రణాళికలను రూపొందిస్తున్నారు. దీంతోపాటు- జపాన్‌లో జరిగే పలు ఒప్పందాలపై చర్చించడానికి అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. దాదాపు ఎనిమిది రోజుల పాటు- సిఎం రేవంత్‌రెడ్డి జపాన్ పర్యటనలో పాల్గొననున్నారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ ఆధారిత అభివృద్ధితో పాటు పెట్టు-బడులను రాష్ట్రానికి రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటులో సాంకేతిక అభివృద్ధిని అధ్యయనం చేయడంతో పాటు- దాని అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వారిని కోరే అవకాశం ఉందని అధికారికవర్గాలు తెలిపాయి. మరోవైపు ఒసాకాలో జరిగే 'ఇండస్ట్రీయల్ ఎక్స్ పో-2025'లో సిఎం రేవంత్ టీమ్ పాల్గొంటుంది. ఈసారి జపాన్ టూర్ వల్ల రాష్ట్రం ఆర్థిక అభివృద్ధి పెరగడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.

## అభివృద్ధిని అకాంక్షించే వారు బీజేపీకి ఓటేయ్యండి

(మొదటి తరువాయి)

చెప్పారు. శనివారం కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఇక అధికారంలో ఎవరు ఉన్నా మజ్లిస్‌కు హైదరాబాద్ రాసి ఇవ్వడం అలవాటుగా మారిందన్నారు. అందులో భాగంగానే ఈసారి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో ఎవరు ఉంటే వాళ్లతో అంటకాగి హైదరాబాద్‌ను దోచుకోవడం ఎంఐఎంకు పరిపాటి అయిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసారి ఎంఐఎం కోటలు బద్దలు కొడతామని స్పష్టం చేశారు. సంఖ్యాబలం ఉంటే బీజేపీనే గెలిచేదని.. సంఖ్యా బలం లేదు కాబట్టే ఓటింగ్ జరుగుతోందన్నారు. ఈ ఎన్నికల్లో 120 మంది ఓటర్లు ఆచితూచి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. మజ్లిస్ పార్టీని పెంచి పోషిస్తున్నాయని ఆరోపించారు. మజ్లిస్ పార్టీ కనుసైగలో ఈ రెండు పార్టీలు నడుస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రెండూ కూడా ఎంఐఎం పార్టీ అడుగులకు మడుగులు ఒత్తుతూ పెంచి పోషిస్తున్నాయన్నారు. మజ్లిస్‌కు ఓటేస్తే ప్రజలెవరూ కూడా క్షమించరని అన్నారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలపై ప్రజల్లో వ్యతిరేకత ఉందన్నారు. ఈసారి కచ్చితంగా హైదరాబాద్ నగరంలో బీజేపీ జెండా ఎగురవేస్తామని.. మేయర్ పీఠం మీద కూర్చోబోయేది భారతీయ జనతా పార్టీనే అని ధీమా వ్యక్తం చేశారు.

## రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం

(మొదటి తరువాయి)

కరేబియన్ ప్రతినిధుల సదస్సులో పార్క్ హయత్ లో పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. వీరితో పాటు శ్రీధర్ బాబు కూడా హాజరయ్యారు. ప్రభుత్వం తరపున పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. వివిధ దేశాల ఉత్పత్తులపై అమెరికా సుంకాలు విధిస్తోందని చెప్పారు. పలు దేశాల పారిశ్రామికవేత్తలు భారత్ వైపు చూస్తున్నారని, పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. తెలంగాణ ఎంఎస్ఎంఈలు ప్రపంచస్థాయిలో సత్తా చాటేలా ప్రత్యేక పాలసీ ఉందని పేర్కొన్నారు. జహీరాబాద్ నిమ్జ్ లో పెట్టుబడులకు 6 అంతర్జాతీయ కంపెనీలు ముందుకొచ్చాయని, ఫుడ్ ప్రాసెసింగ్ ప్రోత్సహించి రైతులను వ్యాపారవేత్తలుగా మార్చుతామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. పరిశ్రమల ఏర్పాటు-కు తెలంగాణలో ఉన్న అనుకూలతలను వివరించి, ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాల అధికార ప్రతినిధులను ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు-కున్న అనుకూలతలు, ప్రభుత్వం తరపున పారిశ్రామికవేత్తలకు అందించే ప్రోత్సాహకాలను వివరించారు. వివిధ దేశాల ఉత్పత్తులపై సుంకాలను విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఒక రకంగా మనకు మేలే చేస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టు-బడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలు భారత్ వైపే చూస్తున్నారన్నారు. ఈ పరిణామాన్ని అనుకూలంగా మార్చుకుని ఎక్కువ పెట్టు-బడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. తెలంగాణ ఎంఎస్ఎంఈలు ప్రపంచవ్యాప్తంగా సత్తా చాటేలా ప్రత్యేక పాలసీని తీసుకొచ్చామన్నారు. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. జహీరాబాద్ నిమ్జ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు 6 అంతర్జాతీయ స్థాయి సంస్థలు ముందుకొచ్చాయని, వీటిలో మూడు కొరియా కంపెనీలున్నాయని చెప్పారు. రాష్ట్రంలోని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు, పట్టణాల్లోనూ పరిశ్రమలు ఏర్పాటు- చేసేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నట్లు- తెలిపారు.

## ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం

(మొదటి తరువాయి)

అధ్యక్షుడు మహింద రాజపక్స ఈ అవార్డును నెలకొల్పారు. గతంలో మాల్దీవుల అధ్యక్షుడు మౌమూన్ అబ్దుల్ గయూమ్, పాలస్తీనా నేత యాసర్ అరాఫత్ అందుకున్నారు. లంక అధ్యక్షుడు దిసనాయకే తనకు మిత్ర విభూషణ్ అవార్డును అందజేయడం గౌరవంగా భావిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఇది 140 కోట్ల మంది భారతీయులకు కూడా గర్వకారణమన్నారు. కొలంబోలోని ప్రెసిడెన్షియల్ సెక్రటేరియేట్‌లో జరిగిన కార్యక్రమంలో అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ప్రశంసా పత్రంతో పాటు రజత పతకాన్ని అందజేస్తారు. ఆ సిల్వర్ మెడల్‌లో 9 రకాల లంక ముత్యాలు ఉంటాయి. కమలం, విశ్వం, సూర్యుడు, చంద్రుడు, వరి కంకి గుర్తులు ఉన్నాయి. మెడల్‌పై ధర్మచక్రం.. బౌద్ధ సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తుంది.

## తుదిదశకు మావోయిస్టుల ఏరివేత

(మొదటి తరువాయి)

పట్టు- నుంచి విముక్తి చేయడానికి బీజేపీ ప్రభుత్వం కట్టు-బడి ఉందని ఆయన చెప్పారు. గత మూడు నెలల్లో 521 మంది నక్సల్స్ లొంగిపోయారని, 2024లో మొత్తం 881 మంది నక్సల్స్ లొంగిపోయానని చెప్పారు. లొంగిపోయే వారికి జనజీవన స్రవంతిలోకి తీసుకుంటామని అమిత్ షా హామీ ఇచ్చారు. అదే విధంగా ఆయుధాలు చేతపట్టిన వారు భద్రత దళాలను ఎదుర్కుంటారని హెచ్చరించారు. బస్తర్ ఇకపై భయానికి చిహ్నం కాదని, భవిష్యత్తుకు చిహ్నమని అన్నారు. గతంలో రాజకీయ నాయకులు ఈ ప్రాంతాన్ని సందర్శించకుండా, అభివృద్ధిని అడ్డుకున్నారని ఆయన విమర్శించారు. ఇక్కడ నాయకులు ప్రసంగాలు చేయకుండా ఆపేవారు, ముఖ్యమంత్రి వెళ్లవద్దని చెబుతారు, కానీ ఇప్పుడు మేము 50,000 మంది ఆదివాసీ సోదరులు, సోదరీమణులతో రామనవమి, అష్టమిని జరుపుకుంటు-న్నామని ఆయన చెప్పారు. అమిత్ షా పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, ఉపముఖ్యమంత్రి విజయ్ వర్మ షా కూడా హాజరయ్యారు. క్యాబినెట్ మంత్రులు కేదార్ కశ్యప్, రాం విచార్ నేతమ్, బీజేపీ స్టేట్ ప్రెసిడెందట్ కిరణ్ సింగ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముందు అమిత్ షా దంతేవాడలోని మా దంతేశ్వరి ఆలయంలో ప్రార్థనలు చేశారు.

## వక్ఫ్ తరవాత క్రిష్టియన్లు టార్గెట్

(మొదటి తరువాయి)

అన్నారు. కాథలిక్ చర్చిలు దేశంలోనే అత్యధిక భూములు కలిగి ఉన్నాయని ఆర్ఎస్ఎస్ మౌత్‌పీస్ వెల్లడించిందని అన్నారు. వక్ఫ్ బిల్లుతో ముస్లింలపై దాడి జరుగుతుందని చెప్పాను. ఇప్పుడది భవిష్యత్తులో ఇతర మతాలను టార్గెట్ చేయడానికి మార్గం సుగమం చేస్తోంది. క్రిస్టియన్లను ఆర్ఎస్ఎస్ టార్గెట్ చేయడానికి ఎంతో సమయం పట్టకపోవచ్చు. అలాంటి దాడుల నుంచి మన ప్రజలను కాపాడుకోవాలంటే రాజ్యాంగం ఒక్కటే మార్గం. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మనందరి సమష్టి బాధ్యతని అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు-2025ని పార్లమెంట్ ఆమోదించింది. అయితే, ఆమోదం పొందినప్పటికీ దీనిపై రచ్చ ఆగడం లేదు. కాంగ్రెస్, ఇతర ఇండీ కూటమి పార్టీల నేతలు వక్ఫ్ బిల్లును ఛాలెంజ్ చేస్తూ సుప్రీంకోర్టుని ఆశ్రయించారు. ఈ వివాదాల నేపథ్యంలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. వక్ఫ్ తర్వాత ఆర్ఎస్ఎస్ కాథలిక్ చర్చిలను, క్రైస్తవ సమాజాన్ని టార్గెట్ చేయబోతోందని హెచ్చరించారు. ఆర్ఎస్ఎస్ వెబ్‌సైట్ వ్యాసంలో భారతదేశంలో కాథలిక్ సంస్థలకు 7 కోట్ల హెక్టార్ల భూమి ఉందని, అవి అతిపెద్ద ప్రభుత్వేతర భూ యజమానులుగా ఉన్నాయని పేర్కొందని రాహుల్ గాంధీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. వక్ఫ్ బిల్లు ఇప్పుడు ముస్లింలపై దాడి చేస్తుందని నేను చెప్పాను. కానీ భవిష్యత్తులో ఇతర వర్గాలను లక్ష్యంగా చేసుకోవడానికి ఇది ఒక ఉదాహరణ. కాథలిక్ సంస్థల కింద ఉన్న భూమిలో ఎక్కువ భాగాన్ని బ్రిటిష్ పాలనలో 1927 ఇండియన్ చర్చి చట్టం ద్వారా స్వాధీనం చేసుకుందని ఆరోపించింది. వలసవాద కాలంలో లీజుకు తీసుకున్న భూమిని ఇకపై చర్చి ఆస్తిగా గుర్తించబోమని పేర్కొన్న 1965 ప్రభుత్వం ఉత్తర్వులను ఉదహరించింది. అంతకుముందు వక్ఫ్ బిల్లు ముస్లిం హక్కుల్ని కాలరాస్తుందని కాంగ్రెస్ ఆరోపించింది. ఇదిలా ఉంటే, కేరళ కాథలిక్ బిషప్స్ కౌన్సిల్ వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలియజేయడం గమనార్హం.

## శ్రీరామనవమి వేడుకలకు అయోధ్య ముస్తాబు

(మొదటి తరువాయి)

సూర్య కిరణాలు దాదాపు నాలుగు నిమిషాల పాటు బాల రామయ్య నుదుటిపై పడనున్నాయి. ప్రత్యక్ష దైవంగా భావించే సూర్యనారాయణుడు తన కిరణాలతో బాలరామయ్యకు తిలకం దిద్దనున్నాడు. ఈ వేడుకను తిలకించేందుకు ట్రస్ట్ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఇక నవమి రోజు ఉదయం 9.30 గంటల నుంచి 10.30 గంటల వరకు అభిషేకం, ఉదయం 10.40 గంటల నుంచి 11.45గంటల మధ్య ఆరాధన కార్యక్రమాలు జరగనున్నట్లు ఆలయ ట్రస్ట్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా, ఏటా శ్రీరామనవమి రోజున రాముడి విగ్రహం నుదుటన సూర్య కిరణాలు ప్రసరించేలా అధికారులు ఆలయ నిర్మాణంలో ప్రత్యేక వ్యవస్థను రూపొందించారు. ఆలయం మూడో అంస్తు నుంచి గర్భగుడిలోని బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్య కిరణాలు పడేలా ఏర్పాట్లు చేశారు. ఇందు కోసం పరిమిత సంఖ్యలో పైపులు, కుంభాకార, పుటాకార కటకాలతో ఒక వ్యవస్థను రూపొందించారు. ఆలయ శిఖర భాగంలో సూర్యకాంతి గ్రహించేందుకు ఓ పరికరాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి పైపులోపలికి కాంతి ప్రసరించి తిలకంగా కనిపిస్తుంది. మూడున్నర నిమిషాల పాటు కనిపించే ఈ సూర్యకిరణాల తిలకం 58 మిల్లీ మీటర్ల పరిమాణంతో ఉంటుంది. ఇందులో రెండు నిమిషాలు పూర్తి స్థాయిలో తిలకంగా కనిపిస్తుంది.

## కాంగ్రెస్, బీఆర్ఎస్‌లది ఫెవికాల్ బంధం

(మొదటి తరువాయి)

ఆరోపించారు. చెన్నైలో ఆ రెండు పార్టీలూ ఒకే వేదిక పంచుకోవడంతోనే వారి మధ్య బంధం బయటపడిందని విమర్శనాస్త్రాలు సంధించారు. బీజేపీ అన్ని ఎన్నికల్లో విజయం సాధిస్తుండటంతో తమకు పుట్టగతులు ఉండవని కాంగ్రెస్, బీఆర్ఎస్ ఏకమవుతున్నాయని మండిపడ్డారు. గ్రాడ్యుయేట్, టీ-చర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు ఇద్దరూ కలిసి కుట్రలు చేశారని సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ పోటీ- చేయకుండా పరోక్షంగా మజ్లిస్ గెలిచేందుకు తోడ్పాటు- అందించారని మండిపడ్డారు. ఈ మూడు పార్టీల కుట్రా రాజకీయాలను ప్రజలు తిప్పికొడతారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన అంశం పెద్దగా ప్రయోజనం ఇవ్వకపోవడంతో భాష పేరుతో వైషమ్యాలు సృష్టిస్తున్నారని ఆరోపణలు గుప్పించారు. దానికి కుట్రదారులుగా సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కేటీ-ఆర్ పనిచేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ-రేసింగ్ విషయంలో ఆరోపణలు చేసి అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ఆ అంశాలనే పక్కన పెట్టిందని ధ్వజమెత్తారు. వక్ఫ్ బోర్డు పేరుతో ఏళ్లపాటు- పేదల భూములు దోచుకున్నారని ఎంపీ లక్ష్మణ్ ఆరోపించారు.

# మండలంలో భారత రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర




**గణపురం ఏప్రిల్ 05 తరంగాలు:** మండలంలోని గొల్లపల్లి, బస్వరాజు పల్లి,రవినగర్,జంగుపల్లి, గ్రామాల్లో శనివారం భారత రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర జై బాపు,జై భీం,జై సంవిధాన్ లో బాగంగా కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. మహాత్మా గాంధీజీ, అంబేద్కర్,రాజ్యాంగ చిత్రపటాలకు పూలమాలలు వేసి నినాదాలు చేశారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రేపాక రాజేందర్,కార్యక్రమ మండల ఇన్చార్జి పంతకాని సమ్మయ్య పిఎసిఎస్ చైర్మన్ కన్నబోయిన కుమారస్వామి, గణపురం మండలం వైస్ యం.పి.పి. విడదనేని అశోక్, మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ లు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తుందని అన్నారులి. కార్పొరేట్ కంపెనీలకు కొమ్ముకాస్తూ,అణగారిన వర్గాల హక్కులు కాలరాస్తున బీజేపీ వైఖరి నశించాలని నినదించారు. భారత రాజ్యాంగమును కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆద్వర్యంలో నెల రోజులు మండల వ్యాప్తంగా జరిగే యాత్రలో పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాలు, విద్యావంతులు పాల్గొని విజయంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఉడిగే అరుణ్ కుమార్, కోటంచ డైరెక్టర్ ఏనుగుల సంపత్, సీనియర్ నాయకులు మర్రి ఐలయ్య, పోలు బుచ్చయ్య, బైకాని రాజ్ కుమార్, లక్కం రాములు, భూతం సంపత్, బస్వరాజు పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కట్ల మల్లయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ రమేష్, మాజీ ఎంపీటీసీ జంగిలి భవిత–సుధాకర్, చింతకుంట్ల శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ బుగ్గ తిరుపతి, సైన్ల సమ్మయ్య, సైన్ల తిరుపతి, కుమారస్వామి రవినగర్ ,జంగుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు జంగా వెంకట నరసయ్య, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి మంజుల– భాస్కరరావు, మానుక మధు, సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 118 వ జయంతి




**–చిన్నతనంలోనే అంటరానితనాన్ని, కుల వివక్షను దైర్యంగా ఎదిరించిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని.....**

**–ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో 05 తరంగాలు:** స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా శనివారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, ఎమ్మెల్సీ రవీందర్ రావు జిల్లా అధికారులు సంబంధిత ప్రజాప్రతినిధులతో కలిసి నిర్వహించారు అంతకుముందు పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ మాట్లాడుతూ...జగ్జీవన్ రామ్ బీహార్ లోని చిన్న గ్రామంలో పుట్టి,దేశ స్థాయిలో అత్యున్నత పదవులను అలంకరించార న్నారు, స్వాతంత్ర్య సమరంలో పాల్గొని జైలు జీవితం గడిపారన్నారు.భారతదేశ తొలి కార్మిక శాఖ మంత్రిగా తదుపరి వ్యవసాయ, రక్షణ శాఖలను నిర్వహించి దేశంలో అత్యధిక కాలం కేంద్ర మంత్రిగా కొనసాగిన రికార్డు ఆయన సొంతం అన్నారు. 1936 నుండి 1986 వరకు 50 సంవత్సరాలు చట్ట సభలలో సభ్యునిగా ఉండడం వరల్డ్ రికార్డు అన్నారు. అన్ని వర్గాల ఆదరణ, సేవాభావంతోనే ఆయన అన్ని దశాబ్ధాలు రాజకీయ, ప్రజా జీవితంలో కొనసాగారని, నేటి రాజకీయ నాయకులకు బాబు జగజ్జీవన్ రామ్ ఆదర్శమని ఆయన అన్నారు.పదవులకు వన్నె తెచ్చిన నాయకులు బాబు జగజ్జీవన్ రామ్ భారతదేశ మొదటి కార్మిక శాఖ మంత్రిగా దేశంలో కార్మికుల హక్కుల పరిరక్షణకు అనేక చట్టాలను రూపొందించారని తరువాత 1971 లో జరిగిన భారత్ పాక్ యుద్ద సమయంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రిగా ఉన్న జగజ్జీవన్ రామ్ నాటి ప్రధాని ఇందిరాగాంధీ ఆదేశాలకు అనుగుణంగా విజయవంతంగా సేనలను నడిపించడంతో పాటుగా బంగ్లాదేశ్ దేశ స్థాపనలో కీలక పాత్ర వహించారని ఆయన తెలిపారు. 1974 లో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు హరిత విప్లవాన్ని ప్రారంభించి దేశంలో ఆహార ధాన్యల కొరతకు పరిష్కారం చూపారని ఆయన అన్నారు.బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాలను, సేవలను మనమందరం గుర్తు చేసుకుని వారి మార్గంలో ప్రజలకు సేవ చేయాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు లు మాట్లాడుతూ.కుల మతాలకు అతీతంగా, అన్ని వర్గాలను కలుపుకొని సమాజంలో ముందుకెళ్లాలన్నారు. సాంఘిక అసమానతలను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని తెలిపారు. నేటి యువతరానికి మహనీయుల జీవిత చరిత్ర తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా యువత లబ్ధి పొందాలని సూచించారు. ఈ జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, సాంఘిక సంక్షేమ అధికారి నరసింహస్వామి, డిపిఓ హరిప్రసాద్,జిల్లా అధికారులు, దళిత సంఘాల ప్రతినిధులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# కెవిపిఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు



**మహబూబాబాద్ జిల్లా ఏప్రిల్ 05 తరంగాలు:** శనివారం మహబూబాబాద్ కేంద్రంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో స్థానిక పెరుమళ్ళ జగన్నాథం భవనంలో మందుల మహేందర్ అధ్యక్షతన జరిగిన సభలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చీపిరి యాకయ్య, దుడ్డేల రామ్మూర్తి, డాక్టర్. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశం అంతటా సమతా దివస్ గా జరుపుకుంటారు. పాఠశాల విద్య కొనసాగిస్తున్నప్పుడు ఆయన మొదటిసారి వివక్షను ఎదుర్కొన్నారు. అలాగే విశ్వవిద్యాలయంలో కూడా జగ్జీవన్ రామ్ వివక్షను ఎదుర్కొన్నారు. ఇది సమాజంలోని ఒక వర్గంపై జరుగుతున్న సామాజిక బహిష్కరణకు వ్యతిరేకంగా నిరసన తెలుపడానికి ఆయనకు ప్రేరేపించినది అన్యాయానికి వ్యతిరేకంగా నిరసన తెలుపడానికి షెడ్యూల్ కులాలను ఆయన సంఘటితం చేశారు. బ్రిటిష్ వాళ్లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలను జగ్జీవన్ రామ్ ఉత్సాహంగా పాల్గొనేవారు. సామాజిక సమానత్వం పై అందరిని చైతన్య పరిచేందుకు 1934లో ఆల్ ఇండియా ప్రెసిడెంట్ క్లాసెస్ అఖిల్ భారతీయ రవిదాస్ మహాసభలకు పునాది వేశారు అలాగే 1935 అక్టోబర్ 19న దళితులకు ఓటు హక్కు కోసం హనుమాన్ కమిషన్ ముందు తన గళాన్ని వినిపించాడు రాజ్యాంగ సభలో ఆయన పాత్ర ఎనలేనిది దళితుల సామాజిక రాజకీయ హక్కుల కోసం ఆయన వాదించారు. ఏర్పాటు చేసిన తాత్కాలిక ప్రభుత్వ క్యాబినెట్లో అతి చిన్న వయసులో మంత్రి అయ్యారు స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశానికి తొలి కార్మిక మంత్రిగా ఎన్నో సమస్యలు తీసుకొచ్చారు తరువాత కమ్యూనికేషన్ రైల్వే రవాణా ఆహార వ్యవసాయం రక్షణ వంటి కీలక శాఖల బాధ్యతలు కూడా నిర్వహించారు. దేశంలో హరిత విప్లవం విజయవంతం చేయడంలో జగ్జీవన్ రావు కీలకపాత్ర పోషించాలని వారు అన్నారు జనతా పార్టీ ప్రభుత్వంలో 1977 నుంచి 79 వరకు ఉప ప్రధానమంత్రిగా పనిచేశారు వారి స్ఫూర్తితో వారి స్ఫూర్తితో నేటి రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకొని సమాజ మార్పు కోసం పనిచేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు పందుల మహేందర్ శేషం ప్రశాంత్ పులిపాక నాగరాజు దైద సురేంద్రనాథ్ మచ్చ వెంకన్న మాదాసు రాజు గద్దపాటి సంతోష్ వేమూరి సర్వయ్య చెడుపాక శోభన్ బాబు బొల్లంపల్లి సురేష్ కొమిరి సామెల్ చేపూరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ పట్టణ నాయి బ్రాహ్మణ సంఘ నూతన కమిటీ ఎన్నిక


జంపాల గోపి అధ్యక్షుడి


కార్యదర్శి తోట కృష్ణ

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 05 తరంగాలు:** పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం సర్వసభ్యుల సమావేశం ఎన్టీఆర్ స్టేడియం నందు తోట కృష్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నాయి బ్రాహ్మణ సంఘ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుమ్మరి కుంట్ల నాగన్న మరియు జంపాల ధర్గేష్ పాల్గొన్నారు. వీరి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది .నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా జంపాల గోపి, మరియు తోట కృష్ణ. ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ ఉపాధ్యక్షులుగా కర్పూరపు ప్రశాంత్, కోశాధికారిగా జంపాల ఉపేందర్, సహాయ కార్యదర్శులుగా చిత్తలూరి శ్రీనివాస్, మరియు సుంకరి స్వామి, కార్యవర్గ సభ్యులుగా వీరమల్లు రమేష్, ఆదిమూల నవీన్, దడిగల సురేష్, తోట నవీన్, గడిగల సందీప్, కర్పూరపు సురేష్ ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశంలో కుల పెద్దలు మరియు సర్వ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# శ్రీ రామ నవమి ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో 05 తరంగాలు:** శనివారం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో ఉన్న హనుమాన్ దేవాలయంలో శ్రీ సీతారామచంద్ర వారి కళ్యాణ మహోత్సవాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఈ రాములవారి కళ్యాణం చూడనీకి వచ్చే ఆశేజననికి అసౌకర్యాలు కలగకుండా ఉండాలని సీతా రామచంద్ర వారి కళ్యాణ మహోత్సవం తిలకించడానికి అధిక సంఖ్యలో భక్తులు వస్తారు.కావున వారికి అన్ని సౌకర్యాలు కల్పించేలా ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఆలయ కమిటీ సభ్యులు జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 05 తరంగాలు:** భారతదేశ మొట్టమొదటి మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ చంద్రమౌళి పోలీస్ సిబ్బందితో కలిసి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్.బి ఇన్స్పెక్టర్ చంద్రమౌళి మాట్లాడుతూ... సామాజిక అసమానతలకు ఎదురు చెబుతూ అనగారిన వర్గాల అభ్యుదయానికి పాటుపడిన సంఘసంస్కర్త అని విద్యా, వ్యవసాయం, రక్షణ, కార్మిక రంగాల్లో కీలకంగా సేవలందించిన గొప్ప వ్యక్తి అని, కుల రహిత సమాజం కోసం సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత అని ఆయన సేవలు మరువలేనివి అని అన్నారు. మనం కూడా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ సమానత్వం సోదరభవం కలిగిన సమాజానిర్మానం కోసం ప్రయత్నించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ శేఖర్, ఏ ఆర్ ఎస్ ఐ సారయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

PRO to SP మహబూబాబాద్

## మంద కొమురమ్మ కాలనిలో డా,బాబు జగ్జీవన్ రాం 118 వ జయంతి వేడుకలు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 05 తరంగాలు:** కేంద్రంలోని స్థానిక మంద కొమురమ్మ నగర్ కాలనీలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు జిల్లా ఇన్చార్జి గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు,అనంతరం మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ బీహార్ రాష్ట్రంలో జన్మించి అనేకమంది దళిత అనచబడ్డ కులాల గొంతుగా నిలిచి ఈ దేశంలో ఒక దళిత సామాజిక వర్గం నుండి ఉప ప్రధాని పాత్ర పోషించి అనేక మంత్రి పదవులు పొందిన ఏకైక వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు,ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి మహిళా జిల్లా అధ్యక్షురాలు ఎండి రజియా, ఎంఎంఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక, వీహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎండి పాషా, ఎమ్మెస్ పి జిల్లా ప్రచార కార్యదర్శి కంది పాటి బిక్షపతి, ఎంఎస్పి మహిళా జిల్లా సీనియర్ నాయకురాలు రామరాజు పద్మ,మహిళా జిల్లా అధికార ప్రతినిధి బోడ సుమిత్ర, ఎంఎంఎస్ మహిళా జిల్లా అధికార ప్రతినిధి మంద సావిత్రి, మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు గుండెల సరిత,టౌన్ నాయకులు కొమిరె రమేష్,శ్రీరామ భిక్షపతి,ఒగ్గే రమాదేవి,రావుల రాధమ్మ,తదితరులు పాల్గొన్నారు,

## మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 05** కేంద్రంలో శనివారం మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావు 118 వ జయంతి వేడుకలు సిపిఐ, డిహెచ్పిఎస్,బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ మాట్లాడుతూ జగ్జీవన్ రావు సేవలు మరువలేనివి అన్నారు. సమాజ స్థాపనకు అణగారిన వర్గాల కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివి అన్నారు, సమాజంలో అంటరానితనం రూపుమాపడానికి బాబు జగ్జీవన్ రావు చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందన్నారు ఈ సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు చిత్రంలో రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, వంకాయలపాటి చిరంజీవి, జలగం ప్రవీణ్, ఆబోతు అశోక్,మంద శంకర్,కూరాకుల పాల్, గాదం శ్యాంప్రసాద్ యాదవ్, వికాస్, మల్లికార్జున్,ముత్తయ్య, తోట వినయ్, మంద శీను తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 05 తరంగాలు:** బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ రాంచందర్ నాయక్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలో జయంతి వేడుకలను ఘనంగా నివాళు లర్పించామని అన్నారు.ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ యొక్క సేవలను కొనియాడారు.వారి ఆశయాలను సాధించే దిశగా ముందడుగు వెయ్యాలని అన్నారు.రాబోయే తరాలకు ఆయన చరిత్ర ను వివరించే విధముగ ఆయన బాటలో నడవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్,పార్టీ నాయకులు,వివిధ సంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# పంచాంగం బుక్కు ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.

**జయశంకర్ భూపాలపల్లి, ఏప్రిల్ 04, తరంగాలు:** జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తో కలిసి ఎన్టీవీ భక్తి టీవీ పంచాంగం ఆవిష్కరించారు.ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఎన్టీవీ ఆధ్వర్యంలోని భక్తి టీవీ సమక్షంలో ఉగాది పంచాంగం పుస్తకాన్ని రూపొందించారు కాగా నేడు పంచాంగ పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....**

ఎన్ టివి ఆధ్వర్యంలో రాజకీయ విశ్లేషణలు, భౌగోళిక,సామాజిక సమస్యలే కాకుండా ధార్మిక కార్యక్రమాలను కూడా ప్రోత్సహించడం,స్వయంగా నిర్వహించడం అభినందించ తగిన విషయమని ఆయన కొనియాడారు.ఉరుకుల,పరుగుల జీవితంలో డిజిటల్ మీడియా పాత్ర క్రియాశీలకంగా ఉన్న



సమయంలో కూడా ధార్మిక కార్యక్రమాలను చేపడుతూ దేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడే ప్రయత్నం చేస్తుందన్నారు. ముఖ్యంగా కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని ప్రతి ఏటా రాష్ట్ర రాజధాని లోని ఎన్టీఆర్ గార్డెన్ లో నెలరోజుల పాటు కోటి దీపోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తుండడం గర్వించదగ్గ విషయం అన్నారు.అదే కోణంలో ప్రతి ఉగాదికి ఉగాది పంచాంగం పుస్తకాన్ని రూపొందించి పాఠకులకు, వీక్షకులకు అభిమానులకు పంపిణీ చేయడం సంతోషం అన్నారు.తమవంతుగా అన్ని విధాల సేవలందిస్తున్న ఎన్ టీవీ సంస్థలను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో Ntv రిపోర్టర్ ఎడ్ల.సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి,డిఎంహెచ్ ఓ మధుసూదన్,డీఎస్పీ సంపత్ రావు,ఎస్సీ డెవలప్మెంట్ జిల్లా అధికారి సునీత, మున్సిపల్ బి కమిషనర్ శ్రీనివాస్,ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి భద్రయ్య,సేవాలా ల్ సేన నాయకుడు సంతోష్, లక్ష్మారెడ్డి పల్లిమాజీ సర్పంచ్ ఒద్దుల విజయ అశోక రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్118వ జయంతి వేడుకలు





**-అణగారిన వర్గాల హక్కుల కోసం,సామాజిక సమానత్వం కోసం,అలుపెరుగని సమరం సాగించిన రాజకీయ దూరందరుడు మహనీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్**

**-నల్ల చంద్ర స్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ**

**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 05(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని భువనగిరి - మోత్కూర్ మెయిన్ రోడ్డు వద్ద సమతా వాది భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా మాదిగ దండోరా (ఎమ్మార్పీఎస్)ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ మహనీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్ర్యం కోసం సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని సమరం సాగించిన రాజకీయ దూరందరుడు అని జీవిత కాలం ఓటమి ఎరుగని



ధీరుడు అని నెహ్రూ కేబినెట్లోనే బెబి మినిస్టర్ గా రాజ్యాంగ పరిషత్తు సభ్యుడుగా 50 ఏండ్ల పార్లమెంటేరియన్ అని 30 ఏండ్ల కేబినెట్ మినిస్టర్ అని ఆయన మినిస్టర్ గా పని చేసిన కాలంలో అనేక సంస్కరణలకు, విప్లవాత్మక మార్పులకు, యుద్ధ మెలుకువలకు కేంద్రబిందువుగా నిలిచాడని అట్టడుగు కులంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగిన రాజకీయ చాణిక్యుడు, సామాజిక న్యాయ స్వాప్నికుడు మన బాబుజీ అని బీజే ఆర్ అంటేనే ఓ చరిత్ర అని అనేక సంస్కరణలకు, విప్లవాత్మక మార్పులకు, యుద్ధ మెలుకువలకు కేంద్రబిందువు, అట్టడుగు కులంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగిన రాజకీయ చాణిక్యుడు, సామాజిక న్యాయ స్వాప్నికుడు మన బాబుజీ అని ఆ మహాయోధున్ని స్మరిస్తూ దేశ ప్రజలందరికీ వారి జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం అని అన్నారు. మహనీయ జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో పోరాడుతున్న దండోరా ఉద్యమకారులుగా బాబుజీ ఆశయాల సాధన కోసం ఆచరణలో ముందుకు సాగుతూ శ్రమిస్తామని ప్రకటించడం జరిగింది. కేంద్రం మహనీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కి భారత రత్న ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము. రాష్ట్రం కూడా జగ్జీవన్ రామ్ కి భారత రత్న ఇవ్వాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, మండల ఇంచార్జ్ మందుల లింగ స్వామి మాదిగ,శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్ గట్టు శేఖర్ మాదిగ, సీనియర్ నాయకులు గట్టు రాములు మాదిగ, భూషి చంద్రయ్య మాదిగ,గట్టు శ్రీరాములు మాదిగ,మాదిగ విద్యార్థి సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల బాలరాజు మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల,పట్టణ నాయకులు గట్టు జ్ఞానేశ్వర్ మాదిగ,మామిడి అనిల్ మాదిగ, మందుల విజయ్ మాదిగ, సూరారం మహేష్ మాదిగ, భూషి మహేష్ మాదిగ, మాదిగ ఉద్యోగుల సంఘం నాయకులు ఆడెపు భిక్షపతి మాదిగ, ముప్పిడి రాజు మాదిగ,కదిరే పరుశురాం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయంలో 5,00,000 లక్షలతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు.

**ఊరుకొండ.ఏప్రిల్ 5. తరంగాలు ప్రతినిధి** ఉర్కొండ మండలం ఉర్కొండ పేట ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నఐక్యత ఫౌండేషన్ చైర్మన్ & టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్వామివారి దర్శనం అనంతరం దేవాలయానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం రక్షిత త్రాగునీటికోసమై దేవాలయ కమిటీ కోరిక మేరకు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఐక్యత ఫౌండేషన్ సహకారంతో5,00,000ఐదు లక్షలతోబోర్ మోటర్ తో సహామినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ఈరోజు భూమి పూజ చేసి పనులు ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూతన ఇష్టదైవం పబ్బతి ఆంజనేయస్వామి స్వామి దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని,అలాగే దేవాలయ కమిటీ విజ్ఞప్తిమేరకు భక్తుల సౌకర్యార్థం ఐక్యత ఫౌండేషన్ సహకారంతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ఈరోజు భూమి పూజ చేయడం జరిగిందని, ఎంతో ప్రాముఖ్యత కలిగిన



పబ్బతి ఆంజనేయస్వామి వారికి తన వంతు సేవ చేసుకొనే భాగ్యందక్కడం సంతోషంగా ఉందని దేవాలయానికి సంబంధించి ఎలాంటి సహకారానికైన ముందుటామని తెలియజేశారు. దేవాలయ కమిటీ చైర్మన్ మరియు పాలకవర్గం సభ్యులు మాట్లాడుతూ అడగగానే గొప్ప మనసుతో స్పందించి మినరల్ వాటర్ ప్లాంట్ మరియు బోర్ మోటర్ ఏర్పాటు చేస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, ఆంజనేయస్వామి వారి ఆశీస్సులతో ఇంకా ఉన్నత స్థానాలకు చేరుకొనీ ముందుకు సాగాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పాలకమండలి చైర్మన్ సత్య నారాయణ రెడ్డి, ఈ.వో సత్య చంద్రారెడ్డి, ఊరుకొండ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి,పిఎసిఎస్ మాజీ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి,అయూబ్ పాషా,రమేష్ నాయక్, అబ్దుల్ సమీ, గోపి,శ్రీనివాసులు,యూత్ ప్రెసిడెంట్ ఆదినారాయణ, వహీదొద్దీన్,మనోహర్ రెడ్డి, ఆరిఫ్, పాలకమండలి సభ్యులు ఆలయ అర్చకులు దత్తాత్రేయ శర్మ ,మహేష్, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎడిటర్ : రత్నం వారరాజు RNI . TELTEL / 2022 / 83463 జాతీయ దిన పత్రిక తరంగాలు Tharangalu Daily News Paper ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

## కాంగ్రెస్ పిలుపు మేరకు

# జై బాపు,,జై భీమ్. జై సంవిధాన్

**-పెద్దఎత్తున నినాదాలు పలికిన కాంగ్రెసు పార్టీ నాయకులు,శ్రేణులు.**

**-డాక్టర్ బి,ఆర్ అంబెడ్కర్ ఆశయాలను నెరవేర్చాలి.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 05 తరంగాలు:** చిన్నగూడూర్ మండల కేంద్రంలో డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జె రాంచంద్రు నాయక్ ఆదేశాల మేరకు ఈరోజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దాశరథి సెంటర్ నుంచి అంబెడ్కర్ విగ్రహం వరకు ర్యాలీతో వచ్చి పెద్దఎత్తున నినాదాలు చేస్తు జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని డాక్టర్ బి.ఆర్ అంబెడ్కర్ సెంటర్లో ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డోర్నకల్ నియోజకవర్గ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గునిగంటి కమలాకర్ మాట్లాడుతూ రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛ, సమానత్వంను బీజేపీ హరిస్తుందని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు.అదేవిధంగా మన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని అన్నారు.అలాగే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కల్పింస్తోందని తెలిపారు.. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూగులోత్ బిక్కు నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుధగాని నాగేష్ ,కేసముద్రం మార్కెట్ డైరెక్టర్ ఆవుల బిక్షం,మాజీ వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న,కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి పట్ల రవి కిరణ్ కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు దాసరి రాజు,పిట్టల రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు దుండి వెంకన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి శ్రీనివాస్, గంగరబోయిన శ్రీను, వెంకన్న గుండ్ల వెంకన్న, భద్రయ్య, గంగాదారి ఉపల్లయ్య, భూక్య వెంకన్న, వెంకటియా, రసాల వెంకన్న మురళి పది గ్రామ పంచాయతీల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం ఏరులైపారిస్తున్న రేవంత్ సర్కార్

**-బీఆర్ఎస్ పాదయాత్రను విజయవంతం చేయాలి**

**-గుట్టలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యువజన, విద్యార్థి, సోషల్ మీడియా ముఖ్య నాయకులతో ఎన్డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి**



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 05(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో శనివారం రోజు ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల నుద్దేశించి మాట్లాడుతూ ఉగాది పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 60 మద్యం దుకాణాలను ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా మద్యాన్ని ఏరులై పారించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారని ఎన్డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి అన్నారు. గ్రామగ్రామంలోను బెల్టుషాపులు తెరిచే ఉంటాయని ఎక్సైజ్ శాఖ అధికారులు బాహాటంగానే చెప్పడం విడ్డూరమేనని ఆయన మండిపడ్డారు. శనివారం యాదగిరిగుట్ట పట్టణంలోని బీఅర్ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ వివిధ మండలాధ్యక్షులు, యువజన విభాగం, విద్యార్థి, సోషల్ మీడియా ముఖ్య నాయకులతో ఆయన సన్నాహక సమావేశం నిర్వహించారు. 'మళ్లీ కేసీఆర్ సర్కారే రావాలంటూ, ఏప్రిల్ 27న వరంగల్ లో జరిగే బీఅర్ఎస్ పార్టీ రజతోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు వర్రె వెంకటయ్య అధ్వర్యంలో గజ్వేల్ నియోజక వర్గంలోని మర్కూక్ దేవస్థానం వరకు చేబట్టిన పాదయాత్రపై ఆయా నాయకుల అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడో రేపో పాదయాత్ర తేదీని ప్రకటిస్తామని అన్నారు. పాదయాత్రలో సుమారు 1,000 మంది పాల్గొనే విధంగా చేపట్టాల్సిన విధివిధానాలపై వివరించారు. ఒక్కో మండలంలో 200 నుంచి 250 మంది మించకుండా యువత, విద్యార్థి, సోషల్ మీడియా ప్రతినిదులు పాదయాత్రలో పాల్గొనాలని అన్నారు. పాదయాత్ర పట్టణంలోని స్వామివారి వైకుంఠ ద్వారం వద్ద ప్రారంభమై మల్లాపురం మీదుగా తుర్కపల్లి మండల కేంద్రం, వాసాలమర్రి మీదుగా సాగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కేసీఆర్ పాలనే రావాలని కోరుతున్నారని అన్నారు. ఆయన వస్తేనే మా బ్రతుకులు మారుతాయని బావిస్తున్నట్లు తెలిపారు. ఎక్కడికి వెళ్లినా కేసీఆర్ పాలనే బాగుందని ప్రజలు చెప్పడం చూస్తున్నా మన్నారు. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకోవాలన్న ఉద్దేశ్యంతో బడ్జెట్లో 50 వేల కోట్లు ఎక్సైజ్ శాఖ నుంచి సేకరించుకోవాలని చెప్పి, బార్లను ప్రారంభించేందుకు సిద్దమయ్యారని అన్నారు. యువతకు మత్తులో దించి తాగుబోతులను చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ చూస్తున్నదని తెలిపారు. అభివృద్ధిని పక్కన పెట్టి దనార్జనే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం తన పాలన సాగిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీల్లో ఏ ఒక్కటి సైతం అమలు చేయలేదన్నారు. రైతు భరోసా లేదు, రైతు బీమా లేదు, మహిళలకు తులం బంగారం రాలేదు, వృద్దులకు రూ.4,000 పింఛన్ రాలేదన్నారు. ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని ఇచ్చిన హామీని మరిచిపోయారన్నారు. ఆరు గ్యారెంటీలలో కేవలం ఒకటిన్నర అమలు చేసి చేతులు దులుపుకున్నారని అన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో పరుగెత్తి లక్ష రుణం తీసుకోవాలని మేం రాగానే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి డిసెంబర్ 9, ఆగష్టు 10, జనవరి 26 అంటూ తేదీలను మార్చాడే తప్పా. ఇప్పటి వరకు సగం మందికి కూడా రుణమాఫీ చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఅర్ఎస్ పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, గంగుల శ్రీనివాస్, పాలగాని వెంకటేష్ గౌడ్, పిన్నపునేని నరేందర్రెడ్డి, సట్టు తిరుమల్లేశ్, బొట్ల యాదయ్య, ఎండీ ఖలీల్,బీసు చందర్ గౌడ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బీకూ నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, బీఆర్ఎస్వీ జిల్లా కన్వీనర్ ప్రవీణ్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ ర్యాకల రమేశ్, సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్, వివిధ మండలాల యువజన విభాగం అధ్యక్షులు బీవి కృష్ణంరాజు, ఎండీ ఆజ్జు, సందీళ్ల భాస్కర్ గౌడ్, పన్నాల నవీన్ రెడ్డి, ముక్కర్ల సతీశ్ యాదవ్, విద్యార్థి విభాగం నియోజకవర్గ కన్వీనర్ ఒగ్గు మల్లేశ్, మాజీ సర్పంచ్ కసావు శ్రీనివాస్ గౌడ్, నాయకులు మిట్ట వెంకటయ్య గౌడ్, శారాజీ రాజేశ్ యాదవ్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# సొమ్ము కేంద్ర ప్రభుత్వానిది సోకు రాష్ట్ర ప్రభుత్వానిది

**-పార్లమెంట్ సోషల్ మీడియా కో కన్వీనర్ గాడిపెల్లి ఉదయ్ కుమార్**

**-ఉచిత బియ్యం ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమే**

**-రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేది కిలో మాత్రమే**





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 05(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం ఉగాది నుంచి సన్నబియ్యం అందిస్తామని చెప్పిన రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు ఇచ్చేది కేవలం ఒక్క కిలో మాత్రమేనని, ఉచిత బియ్యం ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమని కానీ ఆ విషయాన్ని బయటకు రానీయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఆరు కేజీల్లో అందులో 5 కేజీలు కేంద్రం ఇస్తున్నవేనని బిజెపి సోషల్ మీడియా భువనగిరి పార్లమెంట్ కో కన్వీనర్ గాడిపల్లి ఉదయ్ కుమార్ అన్నారు.శనివారం బీజేపీ నాయకులు కొరటికల్ గ్రామంలోని రేషన్ దుకాణం వద్ద రేషన్ బియ్యం అందిస్తున్నది కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వమేనని కరోనా కాలం నుంచి నేటి వరకు కుటుంబంలో ఉన్న ప్రతీ ఒక్కరికి 5 కిలోల బియ్యం ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ నాయకులు రేషన్ దుకాణాల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం హాస్యాస్పదమన్నారు. రేషన్ దుకాణల వద్ద స్లిప్లపై ఏమి రాసి ఉందో లబ్ధిదారులకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రాగటి సురేష్, బూత్ అధ్యక్షులు కోల సోమేష్, పల్లపు విజయ్ కుమార్, మండల యూత్ నాయకులు మేటె సాయి కుమార్, జోగు అజయ్,నవీన్, గణేష్ , సాయి, తదితరులు పాల్గొన్నారు.

# మొర్పిరాలలో సన్నబియ్యం పంపిణీ





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్05 (తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మొర్పిరాల గ్రామంలో శనివారం రోజు తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామంశాఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లెపూల అంజయ్య, దేవిరెడ్డి శంకర్ రెడ్డి, అంబోజు శంకరయ్య, కొమిరెల్లి నర్సిరెడ్డి,గుణిగంటి శేఖర్,శీలోజు ఉప్పలాచారి,బొంగు రాములు, ముప్పిడి అంజయ్య, దేవిరెడ్డి భారతమ్మ,సామ వెంకటరెడ్డి, కొత్తపల్లి మారయ్య,ముద్దసాని శంకరయ్య, దేవల్ల శ్రీధర్,మరియు మండలం నాయకులు మామిడి మోహన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా మిరియాల వనమా రాజు



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 05(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో శనివారం రోజున సీనియర్ న్యాయవాది జూకంటి రవీందర్ బలపరిచిన మిరియాల వనమా రాజు అధ్యక్షులుగా, తుంగ హరికృష్ణ ఉపాధ్యక్షులుగా, చాంద్ పాషా కార్యదర్శిగా, రావుల రవీందర్ రెడ్డి సహాయ కార్యదర్శిగా, పారునది రవికుమార్ కోశాధికారిగా, బార్ అసోసియేషన్ ఆలేరులో ఎన్నిక కావడం జరిగింది. ఇట్టి గెలుపునకు సహకరించిన ప్రతి ఒక్కరికి నూతన అధ్యక్షులు వనం రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు శ్రీ రామలింగేశ్వర ఆలయంలో శ్రీసీతా రాముల కళ్యాణం



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 05(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఆత్మకూరు పట్టణ ప్రజల ఆరాధ్య దైవం అయినటువంటి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నేడు (తేదీ.06-04-2025 ఆదివారం రోజు)శ్రీ రామ నవమి సందర్భంగా ఉదయం గం 10:30 నిమిషాలకు వేదపండితుల మంత్రోచ్ఛారణ మధ్య "శ్రీసీతారాముల కళ్యాణాన్ని"లోక కళ్యాణార్థం నిర్వహించడం జరుగుతుంది. కావునా భక్తులు, అఖిలపక్ష నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఉత్సవ పోషకులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలందరు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని చూసి తరించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆ భగవంతుని కృపకు పాత్రులు కాగలరని శ్రీరామలింగేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ గుండెగానీ అయిలయ్య గౌడ్ మరియు డైరెక్టర్లు కోరుతున్నామని అన్నారు.మురారిశెట్టి జ్యోతి- కిషన్ దంపతులచే శ్రీసీతారాముల కళ్యాణం నిర్వహించబడుతుంది అని అన్నారు. కళ్యాణం అనంతరం వారిచేత అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## పుట్టగూడెంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

**చేపట్టిన కాంగ్రెసు పార్టీ వివిధ శ్రేణులు**




**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 05(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం పుట్టగూడెం గ్రామంలో జై బాపూ జై బీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం రోజు పుట్టగూడెం గ్రామంలో రాజపేట మండల కాంగేస్ పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో మండల ముఖ్య నాయకులు గ్రామ నాయకులు కలిసి ప్రధాన వీధుల గుండా ర్యాలీగా పాదయాత్రను కాంగ్రెసు పార్టీలోని వివిధ శ్రేణులకు సంబంధించిన నాయకులు పాల్గొన్నారు.

# రేషన్ షాపులో సన్నబియ్యం పంపిణీ

ప్రధాని నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేసిన మహిళలు



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 05(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణీ సందర్భంగా మహిళలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ మాట్లాడుతూ ఉచిత సన్న బియ్యం పంపిణీలో కేంద్రం ఐదు కిలోలు రాష్ట్రం ఒక కిలో వాటాను కలిగి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత సన్నబియాన్నే మేమే ఇస్తున్నామని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను ఇవ్వడంలో విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా స్పోకెన్ బొబ్బలి ఇంద్రారెడ్డి, కిసాన్ మోర్చా కార్యదర్శి బండారు సత్యనారాయణ, కిసాన్ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు అంబోజు అంజయ్య, భూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య గౌడ్, రాగటి మచ్చగిరి గౌడ్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు శబ్నవిస్ నరసింహారావు,బీజేవైఎం నాయకులు మజ్జిగ నరేష్ , బొజ్జ పవన్, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగజీవన్ రామ్118వ జయంతి

ప్రిన్స్ చౌరస్తా వద్ద గల విగ్రహానికీ పూలమాలలతో శ్రద్ధాంజలి

మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 05(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో శనివారం రోజు బాబు జగజీవన్ రామ్ 118 వ జయంతిని పురస్కరించుకొని స్థానిక ప్రిన్స్ చౌరస్తా వద్ద బాబు జగజీవన్ రామ్ కి పూలమాలలతో శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ , బిజెపి ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు చందుపట్ల వెంకటేశ్వరరావు , బిజెపి రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి నరోత్తం రెడ్డి, బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు వేముల అశోక్ , బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి , ఎస్సీ మోర్చా నాయకులు మేడి కోటేష్, మాజీ కౌన్సిలర్లు నల్లమాసు వెంకటేశ్వర్లు, నర్సింహచారి, డి లక్ష్మీనారాయణ, ఉడుత భాస్కర్, కలకొండ రాము, నాగరాజు, కలకుంట్ల రమేష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 50 సంవత్సరాలు నిండిన రజక వృత్తిదారుడికి పెన్షన్ సౌకర్యం కల్పించాలి





**-రజక వృత్తిదారులకు 10 లక్షల రుణాలు ఇవ్వాలి**

**-రజక వృత్తిదారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి**

**-రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డబోయిన వెంకటేష్**

**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 05(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మరియు పట్టణ సంయుక్త సమావేశం ఆదర్శ రజక సంఘం భవన్లో ఆత్మకూరు(ఎం) అధ్యక్షులు ఎలిమినేటి మురళీకృష్ణ అధ్యక్షతన జరిగింది . ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్ మాట్లాడుతూ గ్రామీణ ముఖ్య వృత్తులలో రజక వృత్తి ముఖ్యమైనదని రజక వృత్తిని లాండ్రీ వాషింగ్ ఐరన్ లాంటి పనులలో ఆధునాతనం సంతరించుకున్నాయని అందుకే వ్యవస్థ ఈ వృత్తిలోకి అనేక కార్పొరేట్ కంపెనీలు ప్రవేశించి వేలకోట్ల రూపాయలు అర్జిస్తున్నాయన్నారు. కానీ తరతరాలుగా వృత్తిని నమ్ముకుని జీవించే రజకులు అనేకమంది ఇంకా పేదరికంలోనే మగ్గుతున్నారన్నారు. విద్యా పేదరికం వెనుకబాటు తనం కారణంగా వృత్తిలో వచ్చే మార్పులను అందుపుచ్చుకోలేక పోతున్నారన్నారు. తద్వారా రజక వృత్తిదారులు మరింత దారిద్రంలోకి నెట్టబడుతున్నారన్నారు. జీవో నెంబర్ రెండు ప్రకారం రజక వృత్తిదారులకు కల్పించినటువంటి 250 యూనిట్లు ఇచ్చి ఉచిత విద్యుత్ పథకానికి సంబంధించిన విద్యుత్ బకాయిలను ప్రతినెల చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ప్రభుత్వ సంస్థలో జీవో నెంబర్ 102 ప్రకారం ప్రభుత్వ దవఖానాలు ,గురుకుల పాఠశాలల్లో ,పోలీస్ బెటాలియన్, వివిధ దేవాస్థానాల్లో, ప్రభుత్వ గృహాల్లో వృత్తి పనిని కాంట్రాక్టర్లకు కాకుండా రజక సొసైటీలకు ఇచ్చే విధంగా జీవో వచ్చినప్పటికీ తగిన గైడ్లైన్స్ లేకపోవడం వలన మళ్ళీ తిరిగి వృత్తిపని కాంట్రాక్టు కాంట్రాక్టర్లకు వరమయిందని కావున వృత్తి పని జీవో కు గైడ్లైన్స్ అందించాలని కోరారు. రజక ఫెడరేషన్కీ తగిన నిధులు కేటాయించాలని పాలకవర్గాన్నీ కూడా నియమించాలని రజక వృత్తిదారుల సంక్షేమ జీవోలు అన్నిటిని కూడా అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్లో పొందుపరిచిన విధంగా రజక వృత్తిదారులకి 10లక్షల రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు, 50 సంవత్సరాలు నిండిన వృత్తిదారుడికి పెన్షన్ సౌకర్యం కల్పిస్తానన్నటువంటి హామీలను అన్నిటిని అమలు చేయాలని వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంకు ఎలిమినేట్ మురళి కృష్ణ అధ్యక్షత వహించగా గౌరవ సలహాదారులు ఎలిమినేటి నగేష్, మాజీ అధ్యక్షులు వెల్మకన్నె సత్యనారాయణ ,ప్రధాన కార్యదర్శి పైల్ల ప్రశాంత్ ,సభ్యులు ఎలిమినేటి ఎలేందర్, ఎలిమినేటి రామస్వామి ,ఎలిమినేటి యాదయ్య , పోతుగంటి ఉప్పలయ్య, ఎలిమినేటి నరేష్ , వెల్మకని ప్రశాంతు, భారతమ్మ , లక్ష్మి , బాసానిరాములు, అండమ్మ, వెల్మకన్నె స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మోటకొండూరు మండల కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 05(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పంపిణీ చేశారు. దొడ్డు బియ్యం వల్ల ఎక్కువగా వ్యాపారం జరుగుతుందని, ఉన్నవాడు తినే సన్న బియ్యాన్ని పేదలు తినాలనే ఉదేశ్యంతో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సన్న బియ్యాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంపిణీ చేస్తున్నారని అందుకుగాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 05(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున రేషన్ డీలరు షాపు నం.1 వద్ద డీలర్ ఇస్తారి ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెసు పార్టీ నాయకులు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు యాస లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని,ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికీ, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకీ ధన్యవాదాలు తెలియజేస్తున్నమని, అర్హులైన ప్రతి పేదవారికి కొత్త రేషన్ కార్డులను కూడా త్వరితగతిన అందజేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 500లకు గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్,మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని, సన్న బియ్యాన్ని తీసుకుంటున్న



ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని, పేద వారికి పంపిణీ చేసే సన్న బియ్యం పంపిణీ విషయంలో అధికారులు పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని, ప్రభుత్వం రేషన్ డీలర్లకు అన్ని విధాల అండగా ఉంటుందని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, మాజీ ఎంపీటీసీ



యాస కవిత, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన ఛైర్మెన్ గుండేగానీ ఐలయ్య, పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగానీ మల్లేశం, రచ్చ గోవర్ధన్, కోరే మల్లేశం, ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్,నాతి భిక్షపతి ,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# ఘనంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణం



-కళ్యాణ ఉత్సవ పోషకులు తుమ్మల సుజాత-నర్సిరెడ్డి దంపతులు





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 05(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఉత్సవ పోషకులు తుమ్మల సుజాత-నర్సి రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు యాస లక్ష్మా రెడ్డి, దిగోజు నర్సింహా చారి, కొడిత్యాల నరేందర్ గుప్తా, జన్నాయికోడే నగేష్,యాస కవిత ఇంద్రారెడ్డి, పోతగాని మల్లేశం గౌడ్, ఏనుగు రాజి రెడ్డి, తుమ్మల మురళీధర్ రెడ్డి, బీసు ధనలక్ష్మి చెందర్ గౌడ్, పంజాల నర్సయ్యగౌడ్ , కట్టెకోలా హన్మంతు గౌడ్, పాశం వినోద వెంకట్ రెడ్డి,నాగం లక్ష్మారెడ్డి, బత్తిని ఉప్పలయ్య గౌడ్ , గుండెగాని అయిలయ్య గౌడ్, కందడి అనంత రెడ్డి,జక్కా శివారెడ్డి,గజరాజు కాశీనాద్ , పొనగాని జహంగీర్ గౌడ్,కీసరి బాల్ రెడ్డి, బూరెడ్డి మల్లా రెడ్డి, ఏద్దు వెంకన్న, యాస కిరణ్ రెడ్డి, రంగ శేఖర్,చెర్కు విష్ణు, బూడిది శేఖర్,శిగ శ్రీను, బూడిది వెంకటేష్, జనగాం సోమేశ్,కీసరి గణేష్ రెడ్డి, ఉగ్గె నరేష్, లోడి వినోద్,గడ్డం హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ సన్నహాక సమావేశం

## హాజరైన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 05(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ శనివారం రోజున బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ, రజతోత్సవ మహాసభ నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల ముఖ్యనేతలతో పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగినది బిక్షమయ్య గౌడ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. తదనంతరం కేసీఆర్ దంపతులకు ఫోటో జ్ఞాపికగా ఇచ్చిన ఉమ్మడి నల్గొండ,మహబూబ్ నగర్, ఖమ్మం నేతలు.

# ఎమ్మెల్యే గండ్ర చిత్రపటానికి మత్స్యకారుల పాలభిషేకం





-ఈనెల 16న గణప సముద్రంలో చేపలు పట్టేందుకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే
-హర్షం వ్యక్తం చేసిన సరస్సు పరిధిలోని మత్స్యకారులు

**గణపురం , ఏప్రిల్ 05, తరంగాలు:** గణప సముద్రం సరస్సులో ఈనెల 16 నుండి చేపలు పట్టేందుకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హామీ ఇవ్వడం పట్ల శనివారం ఘనపురం మండల కేంద్రంలో సరస్సు పరిధిలోని మత్స్యకారులు ఎమ్మెల్యే చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు. గతంలో కాంట్రాక్టర్ సంవత్సరంలో ఒకేసారి చేపలు పట్టాలని నిర్ణయించడంతో ఈ విషయమై సరస్సు పరిధిలోని మత్స్యకారులు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ను కలిసి పరిస్థితి వివరించగా ఎమ్మెల్యే గండ్ర స్పందించి గతవారం అసెంబ్లీలో చేపలు సీడ్ విషయమై మాట్లాడారు. ప్రస్తుత వేసవిలో ఈనెల 16 నుండి చేపలు పట్టేందుకు ఎమ్మెల్యే మత్స్యకారులకు హామీ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెంద్యాల శీను పెంద్యాల సాంబయ్య పల్లెబోయిన రవి ములకల భాస్కర్ పోలవోని రమేష్ పరిషబోయిన రాజయ్య గబ్బెట రాజయ్య అల్లం స్వామి అల్లం రవి బోళ్ళ సదానందం దాసరి రోహిత్ కందుల రాకేష్ నిమ్మలవేణి లచ్చులు సాధు కిరణ్ గరిక బద్రి భూమ కుమార్ మాల రవి నీరటి రమేష్ మల్లె బోయిన ప్రశాంత్ రజినీకాంత్ నరేడ్ల బిక్షపతి యాట ఐలయ్య అచ్చునూరి సారంగపాణి యాట నరసయ్య పాండవుల మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# చెరువులోకి నీటిని నింపక ఎండినపొలాలు



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 05(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం తూర్పుగూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తమ్మలి ఆశయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తూర్పుగూడెం చెరువులోకి నీటిని నింపకపోవటం వలన పంటపొలాలు ఎండి పోయాయి అన్నారు.తక్షణమే ఆలేరు మండలంలోని ప్రతి చెరువు నింపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బండి పండరి,బండి రాజు గౌడ్ ,వంగల ఇంద్రసేన , అంబటి గోపరాజు,బండి సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు



**కేసముద్రం, ఏప్రిల్ 05, ( తరంగాలు)** కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావు,కి ఘన నివాళి అర్పించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు వల్లందాస్ రవి, మాట్లాడుతూ అణగారిన వర్గాల నుంచి ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగి ఈ సమాజంలోని అసమానత తలమీద అహర్నిశలు అలుపెరుగని పోరాటం చేసి ఈ దేశంలోనే ఉత్తమమైన దేశ ఉప ప్రధానమంత్రిగా ఎన్నో సేవలు అందించారని బడుగు బలహీన వర్గాల అందరికీ కొని ఆడారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మందుల కృష్ణమూర్తి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పుగొండ ఏలియా, సీనియర్ నాయకులు పోలేపాక నాగరాజు, సోమారపు మదర్ టిఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు పందుల సంజీవ,అంబేద్కర్ యువజన సంఘం టౌన్ అధ్యక్షులు జల్లంపల్లి శ్రీను, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు, సీనియర్ నాయకులు మంద సాయి బాబా, అన్నపాక వెంకన్న, మిట్ట గడుపుల జలంధర్, సిపిఎం పార్టీ నాయకులు జల్లే జయరాజు, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల ఉపాధ్యక్షులు గద్దల ఏక స్వామి,జల్లంపల్లి సుధాకర్, పానుగంటి సుధాకర్, వల్లందా సతీష్, తదితరులు పాల్గొన్నారు..

# జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కడియం



**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 5,(తరంగాలు):** భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహనీయులు బాబూ జగ్జీవన్ రామ్ కొనియాడారు. అంటరానితనాన్ని, కుల వివక్షకు వ్యతిరేకంగా రాజీ లేని పోరాటం చేశారాని గుర్తు చేశారు. స్వతంత్ర సమరయోధుడుగా, సంఘ సంస్కర్తగా, రాజకీయ వేత్తగా దేశానికి చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. సామాజిక సమానత్వం కోసం అలుపెరుగని కృషి చేసిన గొప్ప వ్యక్తి అని, దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉండే మహానుభావుడు, దార్శినికుడు బాబూ జగ్జీవన్ రామ్ని పేర్కొన్నారు. అలాంటి మహానుభావుని ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ పునరంకితం కావడమే ఆయనకు మనం ఇచ్చే గొప్ప నివాళి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రులు హరీష్ రావు, సబితాఇంద్రారెడ్డిలకు కృతజ్ఞతలు





**కడ్తాల్. ఏప్రిల్ 5. తరంగాలు ప్రతినిధి.** కడ్తాల్ మాజీ జెడ్పిటిసి ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ కడ్తాల్ మండలంలోని ముద్విన్,చరికొండ గ్రామపంచాయతీలలో పర్యటించి బోయిన్ గుట్ట తండాలో నిర్వహించిన సభను విజయవంతం చేసిన మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తో పాటు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డిని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మర్యాదపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. శనివారం వారి నివాసాల్లో కలిసి పూల బుక్కి ఇచ్చి సన్మానించారు.వారి రాకతో కడ్తాల్ బిఆర్ఎస్ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం వచ్చిందని త్వరలోనే జరిగే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా ఏమిటో చాటుతామని తెలిపారు.ఈ సందర్భంగా జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ను వారు అభినందించారు.సభను విజయవంతంగా నడిపించినందుకు ఆనందం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో మాజీ ఎస్సీ ఎస్టీ కమిషనర్ రాంపాల్ నాయక్. మాజీ సర్పంచ్ లాల్కోట నర్సింహా గౌడ్. నాయకులు అంజి నాయక్. ఈశ్వర్ నాయక్. శ్రీను నాయక్. ప్రశాంత్.నాయకులు తదితరులు పాల్గొన్నారు





## గ్రూప్1 ఫలితాలలో సత్తా చాటిన వడ్త్యవత్ ఫణి రాజ్ నాయక్ కు ఘనమైన సన్మానం



**మాడుగుల. ఏప్రిల్ 5 తరంగాలు ప్రతినిధి**
ఆదావత్ శరత్ నాయక్ ఐఏఎస్, ప్రిన్సిపల్ సెక్రటరీ తెలంగాణ ప్రభుత్వం,మరియు గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్, రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం మారుమూల గ్రామం జయరాం తండాకు చెందిన రెక్క ఆడితే గానీ డొక్క నిండని పేద కుటుంబం అయినా వడత్యావత్ దేవీలాల్ నీలా బాయి దంపతులకు మొదటి సంతానంగా పుట్టిన ఫణి రాజ్ నాయక్ వరంగల్ నీట్ లో చదువుకుంటూ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ విశాఖపట్టణంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గా ఉద్యోగం సంపాదించి విధులు నిర్వహిస్తు ప్రమోషన్ లో జనరల్ మేనేజర్ గా ఉద్యోగం సంపాదించి ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వర్ లో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లో ఉద్యోగం చేస్తూ గ్రూప్ వన్ పరీక్షలు రాసి ఎస్టి జాబితాలో టాపర్ గా డిప్యూటీ కలెక్టర్ పదవికి అర్హత సాధించిన విషయం తెలిసిందే, ఈ సందర్భంగా ఫణి రాజ్ నాయక్ ఐఏఎస్ అధికారి అయిన ఆదావత్ శరత్ నాయక్ ఐఏఎస్ ఘనంగా సన్మానం చేశారు, ఈ కార్యాలయంలో రిటైర్డ్ ఆర్డీవో హరిసింగ్, నిర్మల్ ఆర్.టి.ఓ. మహేందర్, నర్సంపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ శ్రీ హనుమాన్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## లోతుకుంట కెజీబీవీ లో లీగల్ ఎయిడ్ క్లినిక్





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 05(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోతుకుంట గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంను శనివారం నాడు భువనగిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అదేశాలనుసారం పారా లీగల్ వాలంటీర్ బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలంలు కలిసి సందర్శించడం జరిగింది.ఇందులో భాగంగా పాఠశాలలో న్యాయ సేవ అధికార సంస్థ అదేశాలనుసారం ఏర్పాటు చేసిన లీగల్ ఎయిడ్ క్లినిక్ సంబందించి ఉత్తర్వుల కాఫీ ను ఇంచార్జి వారికి అందజేసి రిసీవ్ (ఎకోనోలాజిమెంట్)ను తీసుకోవడం జరిగిందిని అన్నారు. అదేవిధంగా పాఠశాలలో ఏర్పాటు చేయబోయే లీగల్ ఎయిడ్ క్లినిక్ ఉపయోగం, ఎందుకోసం ఏర్పాటు చేశారని, న్యాయ సేవా అధికార సంస్థ వినియోగం, తదితర అంశాలపై విద్యార్థులకి, ఉపాధ్యాయులకు వివరంగా తెలియజేసి, విద్య హక్కు



చట్టం, గృహ హింస నిరోధక చట్టం, బాల్య వివాహాలు, బాల కార్మిక నిర్మూలన, డ్రగ్స్, గంజాయి, చెడు వ్యసనాలు, 100, 108, 1098, 15100 టోల్ ఫ్రీ నెంబర్ లు, తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. పాఠశాలలో విద్యార్థులకి కల్పించే మధ్యాహ్నం బోజన సౌకర్యం నాణ్యత, వంటశాల పరిస్థితులు పరిశీలించి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజన చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా త్రాగు నీటి ఫిల్టర్ వాటర్ ట్యాంక్ పరిశుభ్రంగా లేదు, టాయిలెట్స్ క్లీన్ గా లేవు, వాటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా లేవవి, డార్మెట్ హాల్, తరగతి గదులలో ఫ్యాన్ లు, కరెంట్ లైట్స్ సరిగ్గా పని చేయడం లేదు, ఈ డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేదని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల సమక్షంలో చేసిన పరిశీలనలో గుర్తించడం జరిగింది. అట్టి పాఠశాలలో చాలా రకాల సమస్యలు ఉన్నట్లు, వాటిని చూపిస్తూ విద్యార్థులు మన దృష్టికి తీసుకురావడం జరిగింది. ఇట్టి సమస్యలు ఒక్కొక్కటిగా పూర్తి వివరాలు తెలుపుతూ నివేదిక అందజేస్తామని తెలిపారు .

తరంగాలు జాతీయ దిన పత్రిక Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

## గాజుల స్వప్న సంవత్సరీకానికి హాజరైన మాజీ సర్పంచ్ జాటోత్ సుజాత హరీష్ నాయక్



**కేసముద్రం, ఏప్రిల్ 05, (తరంగాలు)**
కేసముద్రం మున్సిపాలిటీ విలేజ్ కేసముద్రం కు చెందిన న్యూస్ తెలంగాణ పాత్రికేయులు గాజుల రవి, తన భార్య అయిన గాజుల స్వప్న,శనివారం తన స్వగృహమైన నెల్లికుదురు మండలం రామన్నగూడెం లో సంవత్సరీకానికి హాజరై వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.. కేసముద్రం మాజీ సర్పంచ్ జాటోత్ సుజాత హరీష్ నాయక్ ఈయన వెంట కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, కమటం శ్రీనివాస్,గాజుల రవి తదితరులు ఉన్నారు..

## జాబ్ మేళా పోస్టర్ విడుదల చేసిన మంత్రి సురేఖ

**జిల్లాలోని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు**



**వరంగల్ ప్రతినిధి,5ఏప్రిల్, తరంగాలు:**
తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రిగా తాను ప్రత్యేక చొరవ తీసుకొని ఏప్రిల్ 11న వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు టాస్క్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న మెగా జాబ్ మేళా పోస్టరును స్థానిక కలెక్టర్ సత్య శారదా, వరంగల్ మేయర్ గుండు సుధారాణి తదితర నాయకులతో మంత్రి కొండా సురేఖ శనివారం రిలీజు చేశారు. జిల్లాలో నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సురేఖ సూచించారు. జిల్లా పర్యటనలో భాగంగా జాబ్ మేళాకు సంబంధించిన పోస్టురును విడుదల చేస్తూ మంత్రి మీడియాతో మాట్లాడారు.వరంగల్ జిల్లా యువతీ యువకులందరూ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని, తమ పేరును నమోదు చేసుకొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు.నిర్వాహకులు విడుదల చేసిన పోస్టర్ లో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు ఎన్ రోల్ చేసుకోని ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలన్నారు. ఏప్రిల్ 11వ తేదీన ఉదయం 9:30 గంటల నుండి ప్రారంభం అవుతుందని మంత్రి గుర్తు చేశారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**ఖాజీపేట, 5ఏప్రిల్, తరంగాలు :**
వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి కెఆర్ నాగరాజు ఆదేశాల మేరకు 46వ డివిజన్ అధ్యక్షులు వస్కుల నాగరాజు ఆధ్వర్యంలో మడికొండ చౌరస్తాలో స్వతంత్ర సమర యోధుడు, మాజీ ఉప ప్రధాని, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కాజీపేట మండల పార్టీ అధ్యక్షులు సారంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్, బిల్లా రవీందర్ కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు, ఎస్సీ,ఎస్టీ కులాలకు, మైనార్టీలకు, సముచిత న్యాయం కల్పించడం కోసం జగ్జీవన్ రామ్ చరిత్రలో ప్రత్యేక స్థానం ఉంటుందన్నారు.కాంగ్రెస్ పార్టీ జీవన్ రామ్ కి సముచిత న్యాయం చేసి ఉప ప్రధాన మంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 64వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ బైరి లింగమూర్తి, 64వ డివిజన్ అధ్యక్షులు కుర్ల మోహన్, పీఏసీ డైరెక్టర్ దువ్వ శ్రీకాంత్,మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘు చందర్, రామాలయ చైర్మన్ పల్లపు అర్జున్, సీనియర్ నాయకులు ఎడబోయిన ప్రభాకర్, కంచనపల్లి వెంకటయ్య, గ్రామ అధ్యక్షులు దువ్వ విజయ్, రామాలయ డైరెక్టర్లు, మల్లికార్జున్, ముంజ రమేష్, ఏం సంపత్ రెడ్డి, ఉపేందర్, దండిగం వెంకన్న, నర్రా వెంకన్న, బొజ్జ శ్రీనివాస్, పోలు సతీష్ కుమార్, కొత్త కృష్ణారెడ్డి మహిళ నాయకురాలు శోభక్క, టి రాజేందర్, ఎం చంద్రమౌళి, కళ్లెపు నరేష్,జిట్ట చంటి,రాజు, తరాలపెల్లి సంతోష్, కూన, యూత్ కాంగ్రెస్ నాయకులు ఉదయ్, కార్తీక్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా





**-శాంతి భద్రతలతో పాటు, సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం**
**-మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**




**నల్గొండ ఆర్సి,5 ఏప్రిల్, తరంగాలు:**
శాంతి భద్రతలతో పాటు, సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పోలీస్ శాఖను అభినందించారు .జిల్లా పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో శనివారం నల్గొండ జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాబ్ మేళాలో కనీసం 30 వేల బేసిక్ పే నుండి ఉద్యోగాలు ఇవ్వడం సంతోషమని అన్నారు. పోలీసులు 24 గంటలు పని చేసే ఉద్యోగులుగా ప్రజల భద్రతతో పాటు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ముఖ్యంగా నల్గొండ జిల్లాలో పోలీస్ తరఫున ఇంత పెద్ద జాబ్ మేళా నిర్వహించడం జిల్లాలో మొదటిదని అన్నారు.ఈ జాబ్ మేళాలో ఉన్నత చదువులు చదివిన వారు కూడా ఉద్యోగాల కోసం వచ్చారని అన్నారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మరో జాబ్ మేళాను త్వరలోనే నల్గొండ లో ఏర్పాటు చేస్తామన్నారు. మాదక. ద్రవ్యాల రహిత జిల్లాగా నల్గొండ జిల్లాను తీర్చిదిద్దడంలో మిషన్ పరివర్తనను అమలు చేయడం, అలాగే ఇతర సామాజిక సేవా కార్యక్రమాలను చేయడం అభినందనీయమన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఇలాంటి సామాజిక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన వారికి నియామక పత్రాలను అందజేశారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ మాట్లాడుతూ మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన వారు మొదటిసారి వేతనం తక్కువగా ఉన్నప్పటికీ నిరాశపడవద్దని, అనుభవం కోసం కృషి చేయాలని,తాను కూడా మొదటి సారి 18వేల రూపాయల ఇంటర్న్షిప్ తో బొంబాయి లో పని చేశానని తెలిపారు. ఎంత దూరంలో ఉద్యోగం వచ్చినా పనిచేయాలని, భవిష్యత్తులో మంచి అవకాశాలు పొందేందుకు ఇది ఉపయోగపడుతుందని అన్నారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ పోలీస్ ఆధ్వర్యంలో పరేడ్ మైదానంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు 112 కంపెనీలు వచ్చాయని, సుమారు 2500 ఖాళీలు ఈ జాబ్ మేళాలో భర్తీ చేయనున్నామని, 4,000 మంది అభ్యర్థులు ఇప్పటివరకే రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. ఇప్పటివరకు ఎక్కువగా 45 వేల జీతానికి ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని అన్నారు. యువత సంఘవిద్రోహ శక్తులుగా తయారు కాకుండా ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహించడం ద్వారా వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో ఈ జాబ్ మేళా ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉద్యోగాలు పొందిన వారు మొదటి ఉద్యోగం అని తేలికగా తీసుకోకుండా, కష్టపడి పని చేయాలని ,రానివారు నిరాశ పడవద్దు అని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రెండు నెలల క్రితం యువతేజం అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని, ప్రతి గ్రామంలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ ను ఏర్పాటు చేశామని చెప్పారు .జాబ్ మేళాలో హాజరైన వారందరికీ ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా భోజన సదుపాయం కల్పించడం పట్ల ఆయన రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఏ ఎస్పీ మౌనిక వందన సమర్పణ చేయగా, డీఎస్పీ శివరాంరెడ్డి, జాబ్ కో-ఆర్డినేటర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలి.

**కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్**



**కల్వకుర్తి 5ఏప్రిల్, తరంగాలు:ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ దగ్గర సమానత్వం సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తి డా. బాబు జగ్జీవన్ రామ్. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ మార్గ దర్శకంగా నిలవాలని కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ అన్నారు. డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకల సందర్భంగా వివిధ సంఘ నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ డా. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమర యోధుడిగా మాత్రమే కాకుండా , స్వాతంత్ర్యం అనంతర భారత నిర్మాణంలో అపూర్వమైన సేవలు అందించిన మహనీయుడని అన్నారు.1908 ఏప్రిల్ 5న జన్మించిన ఆయన , స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని , అనంతరం దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన గొప్ప నాయకుడిగా నిలిచారని తెలిపారు. ఆయన అత్యంత కాలం కేబినెట్ మంత్రిగా కొనసాగిన ఘనత గల నేత మాత్రమే కాకుండా , భారత మాజీ ఉప ప్రధాన మంత్రిగా , కార్మిక శాఖ మంత్రిగా , వ్యవసాయ మంత్రిగా , రక్షణ మంత్రిగా వివిధ కీలక బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. వ్యవసాయ మంత్రిగా పనిచేసి గ్రీన్ రివల్యూషన్‌ను సమర్థవంతంగా అమలు చేసి దేశాన్ని ఆహార ధాన్యాల పరంగా స్వయం సమృద్ధిగా మార్చిన వారని పేర్కొన్నారు. రక్షణ మంత్రిగా ఇండో-పాక్ యుద్ధ సమయంలో భారతదేశానికి విజయాన్ని సాధించిపెట్టడంలో ఆయన నాయకత్వం విశేషమని , బంగ్లాదేశ్ స్వాతంత్ర్యంలో ఆయన పాత్రను మరువలేమని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సామాజిక విప్లవానికి ఆయన చేసిన కృషి అపూర్వమని ,డా.బి.ఆర్.అంబేద్కర్ తీరునే ఆయన కూడా అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడారని తెలిపారు. అంటరాని తనాన్ని నిర్మూలించేందుకు చేసిన కృషి సమాజానికి దిశానిర్దేశకంగా నిలిచాయని అన్నారు. సమానత్వం , సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన నేతగా బాబు జగ్జీవన్ రామ్ భారత చరిత్రలో నిలిచిపోయారని అభిప్రాయపడ్డారు.రాజీవ్ యువ వికాసం ప్రవేశపెట్టినందున ఈనెల 14 వ తేదీ వరకు గడువు ఉన్నందున ప్రతి ఒక నిరుపేద కుటుంబాలు దరఖాస్తు చేసుకొని ప్రభుత్వం అందించే రాయితీని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆనంద్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ సదానంద గౌడ్. బీసీ సబ్ ప్లాన్ రాజేందర్ గౌడ్. రమేష్ చారి.ఎం.ఈ.ఎఫ్. భాస్కర్. సైదుల్ యాదవ్. ఎస్సీ సెల్ అధ్యక్షులు పరుషపాకుల శేఖర్. రామస్వామి. చలం. అంజి. ఎల్లయ్య. జంగయ్య. పి.ఈ.టి. ప్రసాద్ నారాయణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జీళ్ళచెరువు గ్రామంలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన ..

**కాంగ్రెస్ నాయకులు.పెంద్ర అంజయ్య...**



**పాలేరు ఆర్సీ, 05ఏప్రిల్ ,(తరంగాలు )**
రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో జీళ్ళచెరువు గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పెంద్ర అంజయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు అన్నారు. కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని శివాలయం బజార్ లో రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈజీఎస్ పథకం నుంచి మంజూరు చేసిన రూ.5లక్షలతో నూతన సీసీ రోడ్డుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకుస్థాపన చేశారు. ముందుగా శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ కాసాని వెంకన్న రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ వచ్చిన ఏడాదిలోనే రూ.1కోటి వ్యయంతో సీసీ రోడ్లు, రూ.5.36కోట్లతో బీటీ రోడ్లు మంజూరు చేశామని తెలిపారు. కాంగ్రెస్ వచ్చిన అతి కొద్ది నెలల్లోనే ఇన్ని సీసీ రోడ్లు వేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. మా గ్రామానికి ఇంత అద్భుతంగా నిధులు మంజూరు చేస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి, కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో జీళ్ళచెరువు గ్రామాభివృద్ధి కోసం పనిచేస్తామని, పదవుల కోసం కాకుండా కేవలం గ్రామం కోసం, గ్రామస్తుల కోసం పని చేస్తామని హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో జీళ్ళచెరువు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, కొండా శ్రీనివాస్ రావు, కాసాని వెంకన్న, గోపగాని వీరబాబు, బాలబోయిన శ్రీనివాస్, దేవాలయ డైరెక్టర్ లు రామడుగు నాగేశ్వరరావు, గుమ్మడెల్లి వెంకన్న, కత్తి శ్యామ్, బెజవాడ శ్రీకాంత్, పెంద్ర ప్రసాద్, గ్రామస్థులు మామిళ్ళపల్లి రామాచారి, అప్పారావు, ముద్రబోయిన ఉపేందర్, పోతురాజు, ముద్రబోయిన రామన్న, నాగేశ్వరరావు, పెంద్ర నాగేష్, గుమ్మడెల్లి నరేష్, గుమ్మడెల్లి వెంకన్న, జల్లి వెంకన్న, గుమ్మడెల్లి వీరబాబు,గుమ్మడెల్లి గణేష్, గుమ్మడెల్లి ఉపేందర్, పెంద్ర కుమార్, పెంద్ర ఎర్రయ్య, పెంద్ర రవి, మదూరి లింగయ్య, ముద్రబోయిన గోపి, అర్చకులు చిలకమర్ర సీతారామానుజ చార్యులు, స్వామినాథ్, ముడంబ శ్రీమన్నారాయణ, గ్రామస్థులు పాల్గొన్నారు..

# 117 డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు



**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 5,(తరంగాలు):**
డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ జయంతి 117వ సందర్భంగా జఫర్గడ్ మండలంలోబాబు జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా మాజీ ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎడ్ల వెంకటస్వామి జఫర్గడ్ మాజీ ఎంపిటిసి2 ఇల్లందుల స్రవంతి మొగిలి,మాజీ ఎంపిటిసి తాటికాయల ఎల్లయ్య,తాటికాల యాకయ్య,జీ తమ్మడపల్లి మాజీ ఎంపీటీసీ శివయ్య,తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ గాదరి బాబు,రడపాక అజయ్ కుమార్,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గాదెపాక భాస్కర్,తాటికాయల యాకయ్య,ఎడ్ల రామచందర్, తటికాయల యాకయ్య, తాటికాయల యాదగిరి, తాటికాయలనర్సయ్య,ఎడ్ల శేఖర్, తదితరులు పాల్గొనడం జరిగింది

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

## రైతులకు బోనస్ డబ్బులు వెంటనే వేయాలి



**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 5,(తరంగాలు):**
మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ రైతులు వరి పంటను కోసి ధాన్యం అమ్ముకోవడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని అన్నారు. రైతులు వరి పంటను కోయడం జరిగింది. వరి ధాన్యం కల్లాల వద్ద నిలువ ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాల వల్ల రైతులు వరి ధాన్యం తడిసి ఆగమే పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం మాత్రం దానం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా చోద్యం చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నక్క యాకయ్య, వేల్పుల పెదరాములు , ఎండి సంసుద్దీన్, ఎర్ర రవి, తాటికాయల బాబు, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత సన్న బియ్యం పంపిణీ కాంగ్రెస్ యువజన నాయకులు



**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 5,(తరంగాలు):**
పేదల కడుపు నింపే చరిత్రాత్మక పథకం ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ఆదేశాల మేరకు, యువజన కాంగ్రెస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తీగల నాగరాజ్ ఆధ్వర్యంలో మండలం లోని సాగరం గ్రామంలో ఫేస్-1 మరియు ఫేస్-2 కాలనీల్లో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తీగల నాగరాజ్ మాట్లాడుతూ పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపే ఉచిత సన్న బియ్యం పథకం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చారిత్రక నిర్ణయం. ఈ పథకం దేశ చరిత్రలో ప్రజా పంపిణీ వ్యవస్థలో ఓ విప్లవాత్మక మలుపు. అన్ని వర్గాల ప్రజలు ఒకే రకమైన బియ్యం తినాలనే ఆలోచనతో ప్రారంభించిన ఈ కార్యక్రమం పేదల కోసం పనిచేసే ప్రజా ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా సంక్షేమం పై రాజీ పడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల గుండెల్లో నిలిచిపోతారు అని అన్నారు. గత పాలకులపై విమర్శలు చేస్తూ గత పదేళ్ల పాలనలో నియోజకవర్గం అభివృద్ధి గాడి తప్పింది. అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిన నాయకులు పదవులు, పనులు, పథకాలు అమ్ముకుని ప్రజలను మోసం చేశారు. ఇకపై అభివృద్ధి, న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర చేస్తుంది. పేదల సమస్యలపై నేను నా వంతు బాధ్యతగా పనిచేస్తాను" అని తీగల నాగరాజ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పిన్నింటి రాజు, మండల మహిళా అధ్యక్షురాలు రమాదేవి, మాజీ సర్పంచ్ బుజ్జి బిక్షపతి, మాజీ వార్డు మెంబర్ కత్తుల సుమన్, లోనే నాగేశ్వరరావు, పినింటి శ్రీనివాస్, వజీరు, యువరాజ్, కత్తుల ఎల్లయ్య, శివరాత్రి భాస్కర్, ఉపాసి నర్సింగరావు, కైరిక మల్లయ్య, దరగని రామారావు, తాటికాయల వెంకటయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.




# క్రిటికల్ కేర్ యూనిట్ ను ప్రారంభించిన





## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ ఆర్సి, ఏప్రిల్ 5,తరంగాలు:**
రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా పేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రుల మాదిరిగానే ఉచిత వైద్య సేవలను ప్రభుత్వం అందిస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 23.75 కోట్ల రూపాయలతో నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్ ను ప్రారంభించారు. రానున్న సంవత్సర కాలంలో అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన అన్ని వసతులు కల్పిస్తామని తెలిపారు. గాంధీ,ఉస్మానియా ఆసుపత్రులలో లివర్, కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే 22 కోట్ల ఎల్ఓసిలు ఇవ్వడం జరిగిందని, ఉదయం ఎల్ఓసికి దరఖాస్తు చేసుకుంటే సాయంత్రంలోగా ఎల్ ఓ సి ఇస్తున్నామన్నారు. హైదరాబాద్, వరంగల్ తర్వాత అతిపెద్ద పట్టణాలలో నల్గొండ ఒకటని, నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అన్ని రకాల వైద్య సౌకర్యాలు కల్పించడం జరిగిందని, గాంధీ, నీలోఫర్ తర్వాత ఎక్కువ ప్రసవాలు ఇక్కడ జరుగుతున్నాయని అన్నారు. హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి ,నార్కెట్పల్లి- అద్దంకి జాతీయ రహదారి ఉండడం క్రిటికల్ కేర్ యూనిట్ అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. కేవలం సంవత్సర కాలంలో క్రిటికల్ కేర్ యూనిట్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలకు అనుబంధంగా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ఉన్నందున వసతులు కల్పించేందుకు అవకాశం ఉందని,మరో మూడు కోర్సులు మెడికల్ కళాశాలకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల క్రిటికల్ కేర్ యూనిట్లో అవసరమైన లిఫ్టు, వెంటిలేటర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు . పేద ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి కార్పొరేట్ వైద్యం పొందలేరు కాబట్టే రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచిందని, అంబులెన్స్ సౌకర్యంతో పాటు, అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ఆయన వెల్లడించారు. దేవరకొండ లాంటి మారుమూల గిరిజన ప్రాంతాలలో సైతం ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల వైద్య సేవలను ప్రభుత్వ ఆసుపత్రులలో అందించడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ఆసుపత్రి సూపరింటెండెంట్ అరుణకుమారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వేణుగోపాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఆస్పత్రి వైద్యులు,ఇతర అధికారులు ,టి ఎస్ ఎం ఐ డి సి ఈ ఈ జైపాల్ రెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా 50 పడకలతో అదునాతన సౌకర్యాలతో నిర్మించిన ఈ క్రిటికల్ కేర్ యూనిట్లో డయాలసిస్ యంత్రాలు, క్రిటికల్ కేర్ యంత్రాలు, అడ్వాన్స్ మానిటరింగ్ యంత్రాలు, పేషెంట్ మానిటర్లు, 24/7 కేర్ యంత్రాలు ఉన్నాయి.

# బెయిల్ కోసం ఫోర్జరీ పత్రాలు సృష్టించిన నిందుతులు అరెస్ట్

## ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ

**ఖమ్మం జిల్లా బ్యూరో/ఏప్రిల్ 5(తరంగాలు)**
**ఖమ్మం:**
కీలకమైన జంట హత్య కేసులోని నిందుతులకు బెయిల్ ష్యూరిటీలను కోసం ఫోర్జరీ పత్రాలు సృష్టించిన నలుగురు నిందుతులను ఖమ్మం టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. నేలకొండపల్లి మండలంలో గత ఏడాది డిసెంబర్ నెలలో జరిగిన వృద్ధ దంపతుల హత్యల కేసులో అరెస్ట్ అయి జైల్లో వున్న నిందుతులకు బెయిల్ ఇప్పించేందుకు నేరపూరిత కుట్రలో భాగంగా ఉప్పలచలక పంచాయతీ సెక్రటరీ సంబంధించిన సంతకాన్ని అలాగే పంచాయతీ కార్యాలయం యొక్క ముద్రను ఫోర్జరీ చేసిన నకిలీ ఆస్తి వాల్యుయేషన్ ఫోర్జరీ ష్యూరిటీలను తయారు చేసి న్యాయస్థానం సమర్పించి తద్వారా గౌరవనీయ న్యాయస్థానాన్ని తప్పుదారి పట్టించారని తెలిపారు. జైల్లో వున్న నిందుతులతో పాటు నలుగురు నిందుతులైన



భనోత్ భరత్ (వ్యవసాయం) నూనవత్ రవి (వ్యవసాయం) షేక్. లతీఫ్ (న్యాయవాది) పోట్లపల్లి సురేష్ (స్టాంపుల తయారీ) లను ఉప్పలచలక పంచాయతీ సెక్రటరీ వంకుడోత్ రవితేజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నిందుతులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

# చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే

# పథకం సన్న బియ్యం పంపిణీ పథకం









**-పేద ప్రజల కడుపు నింపే పథకం సన్న బియ్యం పంపిణీ పథకం**

**-సన్న బియ్యం పంపిణీ ద్వారా 3వేల కోట్ల అదనపు భారం**

**-గత పాలకులు అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారారు**

**-నియోజకవర్గంలోరాజకీయం గాడి తప్పింది, అభివృద్ధి అస్తవ్యస్తంగా మారింది**

**-అన్నింటిని గాడిలో పెట్టె ప్రయత్నం చేస్తున్న**

**-నియోజకవర్గ ప్రజల గౌరవం పెంచే విధంగానే నా పని తీరు ఉంటుంది**

**-నేను ఎక్కడా తప్పు చేయను ఎవరి దగ్గర తల వంచను**

**జఫర్గఢ్ ప్రతినిధి, ఏప్రిల్ 5, (తరంగాలు):** మండలంలోని రఘునాథపల్లి, కునూరు, కొనాయిచలం, జఫర్ గడ్, తీగారం గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల ప్రభుత్వం అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. రాష్ట్రంలో పేదవాళ్ళు, పెద్దవాళ్ళు అనే తేడా లేకుండా అందరూ ఒకే రకమైన బియ్యం తినాలి అనే ఆలోచనతో దేశ చరిత్రలోనే చరిత్రత్మకమైన నిర్ణయం తీసుకున్న మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అభివర్ణించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మక మార్పు తీసుకువస్తూ తెల్ల రేషన్ కార్డు దారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టారని కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం 90లక్షల రేషన్ కార్డులు ఉండగా 2కోట్ల 81లక్షల 50వేల మంది లబ్ధిదారులు ఉన్నారని, ఇప్పుడు కొత్తగా వచ్చిన దరఖాస్తుల ద్వారా మరో 10లక్షల కొత్త రేషన్ కార్డులు మంజూరు కానున్నాయని మొతంగా 1కోటి రేషన్ కార్డుల ద్వారా 3కోట్ల 10లక్షల మందికి లబ్ది చేకూరానుందని తెలిపారు. మొత్తం బియ్యం పంపిణీకి 13వేల 500కోట్లు ఖర్చు అవుతుందని అందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా 8వేల కోట్లు అయితే కేంద్ర ప్రభుత్వ వాటా 5వేల 500కోట్లు అని తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు పెద్ద పీట వేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజలందరి ఆదరణ, ఆశీస్సులు ఉండాలని కోరారు. నియోజకవర్గంలో గత పాలకులు అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారారని ఆరోపించారు. పదవులు అమ్ముకున్నారు, పనులు అమ్ముకున్నారు, పథకాలు అమ్ముకున్నారని, వారికీ తెల్లారిలేస్తే తాగుడు, తినుడు, ఎగురుడు, దునుకుడే పనిగా పెట్టుకున్నారని ఏద్దేవా చేశారు. ఏనాడూ నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదని అన్నారు. గడిచిన 10ఏళ్లలో నియోజకవర్గంలో రాజకీయం గాడి తప్పిందని, అభివృద్ధి అస్తవ్యస్తం అయిందని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి అంటింటిని గాడిలో పెట్టె ప్రయత్నం చేస్తున్నానని, ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గ అభివృద్ధికి 800కోట్లు మంజూరు తీసుకువచ్చి స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపనలు చేయించానని వెల్లడించారు. శంకుస్థాపనలు చేసిన పనులన్నీ టెండర్లు పూర్తి అయి పనులు ప్రారంభం అయ్యాయని 2ఏళ్లలో అభివృద్ధి పనులను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తానని హామీ ఇచ్చారు. నాకున్న ఏకైక ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి, ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించడం మాత్రమేనని పేర్కొన్నారు. నేను ఎక్కడా తప్పు చేయను, ఎవరి ముందు తల వంచనని స్పష్టం చేశారు. ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజల గౌరవం పెంచే విధంగానే నా పని తీరు ఉంటుందని వివరించారు. రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాలు ఎల్లయ్య, ఆర్ డి ఓ వెంకన్న మార్కెట్ చైర్మన్ లావణ్య రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య ఎం ఆర్ ఓశంకరయ్య,,ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం





**వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు**



**హనుమకొండ ప్రతినిధి, 5ఏప్రిల్, తరంగాలు** దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు.శనివారం హనుమకొండ అంబేద్కర్ భవన్ నందు షెడ్యూల్ కులాలు అభివృద్ధి శాఖ హనుమకొండ వారి ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 118వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు,హనుమకొండ డిసిసి అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీస్ ఖాన్ తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా డాక్టర్ బాబు జగ్జీవన్ రావు చిత్రపటానికి ఎమ్మెల్యేలు నాయిని, కె ఆర్ నాగరాజు పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ గొప్ప రాజకీయ వేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు.భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉండే గొప్ప దార్శనికుడు బాబూజీ అని తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ దేశ పురోభివృద్ధికి పునాదులు వేశారని, కార్మిక లోక పక్షపాతి బాబూ జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. తన జీవితమంతా కూడా అంటరానితనం, అసమానతలకు వ్యతిరేకంగా రాజీ లేని పోరాటం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డిఓ వాసు చంద్ర, ప్రజాప్రతినిధులు, దళిత, గిరిజన, వెనుకబడిన తరగతుల సంఘాల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలు సతీష్ కుమార్ పుట్టినరోజు వేడుకలు



**ఖాజీపేట, 5ఏప్రిల్, తరంగాలు :** మాజీ వైస్ ఎంపీపీ బిల్లా రవీందర్ ఆధ్వర్యంలో మడికొండ కాంగ్రెస్ సీనియర్ నాయకులు,ఆత్మకూర్ మాజీ సర్పంచ్ పోలు సతీష్ కుమార్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి సతీష్ కుమార్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాజీపేట మండల పార్టీ అధ్యక్షులు సారంపెల్లి శ్రీనివాస్ రెడ్డి ,సీనియర్ నాయకులు కంచనపల్లి వెంకటయ్య,, 46వ డివిజన్ అధ్యక్షులు వస్కుల నాగరాజు, 64వ డివిజన్ అధ్యక్షులు కుర్ల మోహన్, ఇందిరమ్మ కమిటీ మెంబర్, కొత్త కృష్ణారెడ్డి, వేణుగోపాల స్వామి టెంపుల్ చైర్మన్ కల్లెపు నరేష్, రామాలయ డైరెక్టర్లు, ముంజ రమేష్, మల్లికార్జున్, ఏం సంపత్ రెడ్డి, రసజ్ఞ,ఎన్ రాజు, దువ్వ శ్రీధర్, శశి, ఇల్లందుల సంతోష్, కూన, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి సందర్భంగా పలు దేవాలయాలకు బియ్యం అందించిన .

**ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్**



**పాలేరు ఆర్సీ 05 ( తరంగాలు).** ఖమ్మం రూరల్ మండలం లో శనివారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధి లో గల పలు దేవాలయాలకు శ్రీరామనవమి సందర్భంగా ఒక్కొక్క దేవాలయానికి 50 కేజీ ల బియ్యాన్ని అందించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరంగల్ క్రాస్ రోడ్ ఆంజనేయ స్వామి ఆలయానికి 50 కేజీలు, శ్రీ రాంనగర్ లోని నవమి మండపానికి 50 కేజీలు మరియు జలగం నగర్ లోని శ్రీ సీతారామ దేవస్థానం కు 50 కేజీల చొప్పున తన వంతు సహాయంగా రేపు జరగబోయే అన్నదాన కార్యక్రమాలకు అందజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి, ఎదులాపురం పురపాలక కాంగ్రెస్ నాయకులు సంగయ్య,కళ్లెం.శేష్ రెడ్డి,ఖాజా మియా,నాగయ్య,సాయి, యాదగిరి,రామాచారి,పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు..

## పాత్రికేయుడి కుటుంబాన్ని పరమార్శించిన చిలువేరు సమ్మయ్య గౌడ్



**కేసముద్రం, ఏప్రిల్ 05, (తరంగాలు)** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని విలేజ్ కేసముద్రం కి చెందిన విలేజ్ పాత్రికేయుడు గాజుల రవి సతీమణి గాజుల స్వప్న ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో చిలువేరు సమ్మయ్య గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.వారి కుటుంబాన్ని పరామర్శించిన తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిలువేరు సమ్మయ్య గౌడ్ ఫౌండేషన్ గౌరవ సలహాదారు సామల నర్సయ్య,సభ్యులు ఎర్రంశెట్టి అశోక్ కుమార్,కవిత,కళాధర్,క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంసిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా సపావత్ లింబ నియామకం



**ఇనుగుర్తి, ఏప్రిల్ 05, (తరంగాలు)** ఇనుగుర్తి మండలం కోమటిపల్లి ఎంసిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా సపావత్ లింబ ను నియమించినట్లు ఎంసిపిఐ కేసముద్రం మండల కార్యదర్శి మర్రిపెల్లి మొగిలి ప్రకటించారు. కోమటిపల్లిలో శనివారం నిర్వహించిన పార్టీ సమావేశంలో మరిపెల్లి మొగిలి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ భూములను 20 వేల కోట్ల రూపాయలను సమకూర్చుకుందని అరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రభుత్వ భూములను అమ్ముకోవడానికి ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ భూములను నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేందుకు ఇళ్ళ స్థలాలు గా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బోళ్ల అబ్బయ్య, నాగేల్లి రఘు, బానోతు లక్ష్మి, బానోతు ఈరు, గణేష్, నాగరాజు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# పట్టాలు అందుకున్న చిన్నారులు




**5ఏప్రిల్, తరంగాలు :**
సాంకేతిక విజ్ఞానంతోనే మెరుగైన విద్య అవకాశాలు నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డీజిఎం దొంతి రెడ్డి వెంకట రమణారెడ్డి విద్యార్థికి సామాజిక అంశాలపై స్పష్టమైన అవగాహన ఉండాలి: ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి నల్లగొండ ఆర్సీ, 5ఏప్రిల్, తరంగాలు: నల్లగొండ పట్టణంలోని నారాయణ పాఠశాలలో ప్రైమరీ విభాగం విద్యార్థులు గ్రాడ్యుయేషన్ డే పట్టాలు అందుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. శనివారం నారాయణ స్కూల్ లో ప్రీ ప్రైమరీ యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ సి.కే హాస్పిటల్ డాక్టర్ రవి ప్రకాష్ డాక్టర్ సుమలత నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డీజీఎం దొంతి రెడ్డి వెంకటరమణారెడ్డి మరియు నల్లగొండ జోన్ ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం ప్రధాన ఆర్థిక శక్తిగా ఎదుగుతుందని యువతను జాతీయ సంపదగా తీర్చిదిద్దడంలో ఉన్నత విద్య కీలక పాత్ర పోషిస్తుందని డాక్టర్ సుమలత తెలిపారు. డీజిఎం వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అందుకోవాలని కోరారు. ఎజిఎం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఓటమి గురించి చింతించకుండా ధైర్యంగా సవాలను ఎదుర్కోవడం వలన సంతృప్తికరమైన జీవితం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ హెచ్ ఓ డి స్వాతిలక్ష్మి ,ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ సింధు ,ప్రిన్సిపల్ దివ్య ,ఏవో తరుణ్ రెడ్డి, అకాడమిక్ డీన్ విజయ్ కుమార్ రెడ్డి ,మరియు ,కరుణ వైస్ ప్రిన్సిపల్స్ అఫ్రీన్ బేగం, ప్రత్యూష, దివ్య, మరియు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అజయ్ బాబుని అరెస్ట్ చేసిన ఖమ్మం అర్బన్ పోలీసులు

**అజయ్ బాబుని మిస్సింగ్ చేసిన పోలీసులు**



**ఖమ్మం జిల్లా బ్యూరో/ ఏప్రిల్ 5(తరంగాలు)**
సీఎండీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ పాస్టర్ మద్దిశెట్టి అజయ్ బాబు 5 వ తారీకు సాయంత్రం 7:30ని :లకు ఖమ్మం అర్బన్ పోలీసులు అని చెప్పి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా,ఎటువంటి నోటీస్ ఇవ్వకుండా అరెస్ట్ చేసి తీసుకెళ్లారు. ఖమ్మం పాస్టర్ ఖమ్మ అర్బన్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి అడిగితే మా పోలీస్ స్టేషన్లో అజయ్ బాబు లేడు అని సమాధానం సమాధానం ఇచ్చారు. ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు .మద్దిశెట్టి అజయ్ బాబు కి ఏదైనా జరిగితే ఊరుకొనేది లేదని పాస్టర్ పెద్దయెత్తున పోలీస్ స్టేషన్ కు తరలివచ్చారు. దీనికి పూర్తి బాధ్యత పోలీసులు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. గత నాలుగు రోజులు క్రితం ఇదే అర్బన్ పోలీస్ స్టేషన్లో నలుగురు వ్యక్తుల మీద కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ కాఫీ అజయ్ బావకి ఇచ్చారు. వారిని అరెస్టు చేయకుండా,అజయ్ బాబుని మాత్రమే అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారు అర్బన్ పోలీస్ స్టేషన్ కి తీసుకొని రాకుండా మేము హైదరాబాద్ పంపించాము అని సాకులు చెబుతున్నారు పోలీసులు, దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని పాస్టర్స్ వారి యొక్క ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# బాబూ జగజ్జీవన్ రామ్ అడుగు జాడల్లో నడవాలి

**ఆసిఫాబాద్, 5ఏప్రిల్, తరంగాలు :**
ప్రతి ఒక్కరూ బాబూ జగజ్జీవన్ రామ్ అడుగు జాడల్లో నడవాలని కాగజ్ నగర్ డీఎస్పీ రామానుజం అన్నారు. కుమరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణ పరిసర ప్రాంతాలలో 04 వార్డులో సర్ సిల్క్ విజయబస్తీ చౌరస్తాలో శనివారం మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రాం 118వ జయంతిని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు కాగజ్ నగర్ డీఎస్పీ రామానుజం, కాగజ్ నగర్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ సీహెచ్. సురేష్ మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి అనంతరం కాగజ్ నగర్ డీఎస్పీ రామానుజం మాట్లాడుతూ... భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తరువాత మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రాం ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాడన్నారు. పుట్టింది పెరిగింది బీహార్ రాష్ట్రంలో ఐదు సార్లు నాన్ స్టాప్ ఎమ్మెల్యే లగా గెలిచి, కేంద్ర మంత్రులు వ్యవసాయ, ఆర్థిక, రైల్వే, రక్షణ శాఖామంత్రిగా పని చేసి ఉప ప్రధాని వరకు పదవులు కొనసాగించారు. ఈ రోజు దళితల ఆశయ సాధనకు కృషి చేసిన మహనీయులు మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రాం, డాక్టర్ బాబాసాహెబ్



అంబేద్కర్ రైటర్ అయితే మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రాం ఒక్క విక్రమార్కుడు అని డీఎస్పీ రామానుజం తెలిపారు. సామాజిక న్యాయం కృషి చేయాలని కాగజ్ నగర్ డీఎస్పీ రామానుజం సూచించారు. అనంతరం అంతకుముందు కాగజ్ నగర్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రాం విగ్రహాన్ని పులా మాలల వేసి సెల్యూట్ చేశారు. అనంతరం ఈ మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రాం వేడుకలకు ఘనంగా కృషి చేసిన



కాగజ్ నగర్ పురపాలక కమీషనర్ అంజయ్య, మాజీ ఎమ్మార్వో సుభాష్, పవర్ ఆఫ్ పోలీస్ స్టేట్ స్టాఫ్ జర్నలిస్టు యం. వంశీకృష్ణ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమ్యూనిటీ జల్లం శ్రీనివాస్ లను కాగజ్ నగర్ డీఎస్పీ రామానుజం ప్రత్యేక అభినందించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కొన్ని కారణాల వల్ల ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోపప్ప, భారాస నేత " మాజీ అడిషనల్ డీజీపీ డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్, మాజీ జెడ్పిటిసి కోనేరు కృష్ణ, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, కాగజ్ నగర్ టౌన్ సీఐ రాజేంద్రప్రసాద్, రూరల్ సీఐ శ్రీనివాస్, కౌటల సీఐ ముత్యం రమేష్, కాగజ్ నగర్ ఎక్సైజ్ సీఐ రవి కుమార్, ఎస్సైలు సుధాకర్, మహేందర్, సందీప్, బెజ్జురు ఎస్సై ప్రవీణ్ కుమార్, చింతమానేపల్లి ఎస్సై నరేష్ , కౌటాల ఎస్సై మాధుకర్ హాజరు కాలేకపోయారు. మిగతా ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ దేశానికి ఆదర్శం





**-చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే పథకం సన్న బియ్యం పంపిణీ పథకం**
**-ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ పథకాలకు పెద్దపీట**
**-పేద ప్రజల పక్షాన నిలిచే తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం**
**-వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పలుచౌక ధరల దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి బల్లియా ఆధ్వర్యంలో రూ. 62 లక్షలతో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రి కొండా సురేఖ**

**వరంగల్ ప్రతినిధిబీ 5 ఏప్రిల్, తరంగాలు:**
రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం దేశానికి ఆదర్శమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గం జిడబ్ల్యూఎం సీ పరిధిలోని 27వ డివిజన్ గోవిందరాజులగుట్ట, 32వ డివిజన్ లోని ఎస్ ఆర్ ఆర్ తోట, 37 డివిజన్ తూర్పు కోట కొత్త గడ్డ, 18వ డివిజన్ లేబర్ కాలనీ గాంధీనగర్ చౌక ధరల దుకాణాలలో సన్నబియ్యం పంపిణీ పథకాన్ని మంత్రి కొండా సురేఖ, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే లతో కలసి ప్రారంభించి లబ్ధిదారులకు సన్న బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బల్దియా ఆధ్వర్యంలో పలు పథకాల క్రింద రూ 62 లక్షల వ్యయంతో చేపట్టే



వివిధ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. బల్దియా పరిధిలోని 27 వ డివిజన్ డివిజన్లో 30 లక్షల రూపాయల వ్యయంతో బల్దియా జనరల్ ఫండ్ నిధులతో నిర్మించే లక్ష్మీపురం కూరగాయల మార్కెట్ ఓపెన్ షెడ్ పనులకు, 26వ డివిజన్ సిఖ్ వాడాలో బల్లియా ఆధ్వర్యంలో 10 లక్షల రూపాయలప్రత్యేక అభివృద్ధి నిధులతో నిర్మించే సిఖ్ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులకు, 42 వ డివిజన్ రంగశాయిపేట లెనిన్ నగర్ లో 22 లక్షల రూపాయల స్పెషల్ డెవలప్మెంట్ నిధులతో నిర్మించే అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి కొండా సురేఖ,నగర మేయర్ గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే సంబంధిత కార్పొరేటర్లతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ నిరుపేదల కడుపు నింపాలనే ఉద్దేశంతో ప్రారంభించిన సన్నబియ్యం కార్యక్రమం ఎంతో విజయవంతం అయిందని లబ్ధిదారులు కూడా దానిని సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. గతంలో దొడ్డు బియ్యం ఇవ్వడం వల్ల దళారీ వ్యవస్థ ఏర్పడి రేషన్ బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు అమ్ముకుని సొమ్ము చేసుకునే వారిని నేడు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంతో ప్రతి లబ్ధిదారుడు సన్నబియాన్నే వినియోగించుకుంటూ అక్రమ దందాకు అడ్డుకట్ట వేసినట్లు అయిందని మంత్రి సురేఖ తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల మదిలో చిరస్థాయిగా నిలుస్తుందని తెలిపారు. రాబోయే రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలతో అప్పుల రాష్ట్రాన్ని అభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, రైతు భరోసా కింద 12 వేల కోట్ల రూపాయలు మొత్తం 15 నెలల్లో 33 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో వేసి రైతుల గుండెల్లో ఇందిరా గాంధీ,సోనియా గాంధీ ల పేర్లు శాశ్వతంగా ఉండేలా చర్యలు చేపట్టామన్నారు. సన్న బియ్యం పంపిణీ పథకం శాశ్వతంగా నిలిచిపోయే పథకం అన్నారు. వరంగల్ జిల్లాలో 509 రేషన్ షాపుల ద్వారా 2 లక్షల 66 వేల 429 తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు ప్రతి నెల 50 వేల 145 క్వింటాళ్ల సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్ లుచింతాకుల అనిల్ కుమార్, పల్లం పద్మ, ముష్కమల్ల అరుణ, భోగి సువర్ణ, వస్కుల బాబు, పోశాల పద్మ బాల్నే సురేష్, చింతాకుల అనిల్ కుమార్,గుండు చందన పూర్ణ చందర్,,జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, పౌరా సరఫరాల జిల్లా మేనేజర్ సంధ్యారాణి, బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈ శ్రీనివాస్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యువత బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ముందుకెళ్లాలి

**-ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**

**రాయపర్తి, 5ఏప్రిల్, తరంగాలు :**
యువత దేశ మాజీ ఉప ప్రధాని, దివంగత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం రాయపర్తి మండల కేంద్రంలోస్వాతంత్ర సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా..రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆ మహనీయుడి విగ్రహానికిఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా



శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అంటరాని వారికి తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. అందరూ సమానంగా ఉండాలని, అంటరానితనమన్నదే ఉండకూడదని, అంటరానితనం నిర్మూలనకు కృషి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్



రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, మండల పార్టీ సీనియర్ నాయకులు బందెల బాలరాజ్,రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, విగ్రహ కమిటీ నిర్వాహకులు ఐత రాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్,ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు సంధి



దేవేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, గబ్బేట యాకయ్య, చిల్వేర్ సాయి గౌడ్, ఎండీ యూసఫ్, కోలా సంపత్,పార్టీ ముఖ్య నాయకులు ఎండీ అక్బర్, ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, బల్లెం యాదగిరి, ఐత రవి, జలగం రవి, ఐత జంపి, ఉబ్బని కిషోర్, పిరని రాజు,గారే నరేష్, తదితరులు పాల్గొన్నారు.